RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932



PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 03 శనివారం 09 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-


# ఆ ఇద్దరినీ సమాజం క్షమించదు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ముగిసిన బండి సంజయ్ విచారణ
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరైన బండి సంజయ్
- కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డిపై పలు విమర్శలు గుప్పించిన సంజయ్



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని, అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపించారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో బండి సంజయ్? మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో బీఆర్?ఎస్? దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని ధ్వజమెత్తారు. భార్యాభర్తల ఫోన్లు ట్యాప్? చేసి విన్నారు : కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా తన ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారని కేంద్రమంత్రి బండి సంజయ్? వివరించారు. తన కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారని మండిపడ్డారు. తన వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చినట్లుగా తెలిపారు. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలని, కానీ, ఆ జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారన్న బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది తానేనని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లని అన్నారు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి సంజయ్? వివరించారు. వారిద్దర్నీ సమాజం క్షమించదు : కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారని వారినీ విచారణకు పిలవాలి అని బండి సంజయ్? డిమాండ్ చేశారు. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారని మండిపడ్డారు. నాయకులు, లాయర్లు,

- మిగతా 2 లో

# ఆధారాలు చూపించు, లేదంటే క్షమాపణ చెప్పు

బండి సంజయ్ పై కేటీఆర్ ఫైర్

ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై బండి సంజయ్‌పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

48 గంటల్లోగా క్షమాపణ చెప్పాలని గట్టిగా డిమాండ్

లేకపోతే పరువునష్టం దావా వేస్తానని తీవ్ర హెచ్చరిక

త్వరలోనే లీగల్ నోటీసులు పంపుతామని వెల్లడి

బండికి కనీస పరిజ్ఞానం కూడా లేదంటూ ఘాటు విమర్శలు



2 లో

# రాష్ట్రానికి ఉపయోగపడే ఒక్క పనైనా చేయండి



2 లో

బండి సంజయ్‌కి జగ్గారెడ్డి కౌంటర్

ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలన్న బండి సంజయ్

కేసీఆర్ కుటుంబంలో ఒక్క అరెస్ట్ కూడా జరగలేదని వ్యాఖ్య

అరెస్టులు చేయడం తమ ఉద్దేశం కాదన్న జగ్గారెడ్డి

# బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

2 లో

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని స్పష్టం చేశారు.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం



2 లో

- పలు ప్రాంతాల్లో నేడు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న అమరావతి వాతావరణ కేంద్రం
- ఈ నెల 13 నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం

## ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే...
# మీపై మేం దాడి చేస్తాం

ఈసీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ఫైర్

'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరిక

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడ్డాయని ఆరోపణ

ఒక్క బెంగళూరులోనే 1.25 లక్షల ఓట్లను దొంగిలించారని సంచలన వ్యాఖ్యలు

ఐదు పద్ధతుల్లో ఓట్ల ఫ్రాడ్ జరిగిందని వివరించిన రాహుల్ గాంధీ

దేశవ్యాప్త ఓటర్ల జాబితా, వీడియోలు విడుదల చేయాలని డిమాండ్

### ఈసీకి రాహుల్ గాంధీ వార్నింగ్



ఢిల్లీ : భారత రాజ్యాంగం ప్రసాదించిన 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే, ఎన్నికల కమిషన్ (ఈసీ)పై తాము కూడా దాడి చేస్తామని, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. - మిగతా 2 లో

## ఎస్సీఓ సదస్సుకు రండి...
# మోదీకి ఆహ్వానం పలికిన చైనా

- ఈ నెలాఖరులో చైనాలో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సమావేశం
- సదస్సుకు హాజరుకానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- మోదీ పర్యటనను అధికారికంగా స్వాగతించిన చైనా ప్రభుత్వం
- 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత మోదీకి ఇదే తొలి చైనా పర్యటన
- సరిహద్దు వివాదంపై ఒప్పందం తర్వాత మెరుగవుతున్న సంబంధాలు



ఢిల్లీ : భారత్, చైనా మధ్య సంబంధాల విషయంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. ఈ నెలాఖరులో టియాంజిన్ నగరంలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ)

- మిగతా 2 లో

# వైసీపీకి పులివెందులలో ఓటమి భయం పట్టుకుంది



2 లో

వైసీపీ నేతలపై మంత్రి సవిత ఫైర్

డైవర్షన్ పాలిటిక్స్ తో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శ

వైసీపీ దాడుల వల్లే సునీత పులివెందులకు రాలేకపోతున్నారని వ్యాఖ్య

దాడులు చేసి ఆ నిందను టీడీపీపై మోపుతున్నారని ఆరోపణ

సూపర్ సిక్స్ పథకాలతో పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని ధీమా

## హెూటళ్లకు మంత్రి నాదెండ్ల హెచ్చరిక..
# నాణ్యత లోపిస్తే కఠిన చర్యలే!

ఆహార నాణ్యత పాటించని హెూటళ్లపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి నాదెండ్ల

విశాఖలో 51 రెస్టారెంట్లలో 44 నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు వెల్లడి

హానికర పదార్థాలతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన

ఈ అంశంపై ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం అధికారులకు ఆదేశాలు జారీ

బయట ఆహారం తినేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



అమరావతి : రాష్ట్రంలోని హెూటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులలో ఆహార నాణ్యతా ప్రమాణాలను గాలికొదిలితే కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, ఈ విషయంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. - మిగతా 2 లో

# కూటమి నేతలంతా కలిసి గెలుచుకురండి

- ఏపీ రాజకీయాలను హీటెక్కిస్తున్న పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక
- 40 మంది కూటమి నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- జగన్ చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామన్న చంద్రబాబు



అమరావతి : పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు అధికారంలోని కూటమి పార్టీలు, అటు వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య మారెడ్డి లతారెడ్డి, వైసీపీ అభ్యర్థిగా తుమ్మల హేమంత్ రెడ్డి ఎన్నికల బరిలోకి దిగారు. ఇరు పక్షాలకు చెందిన కీలక నేతలు పులివెందులలో మకాం వేసి హెూరాహెూరీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలకు కీలక సూచన చేశారు. కూటమి నేతలంతా కలిసి ఒక సంకల్పంతో పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని చెప్పారు. పులివెందుల అభివృద్ధిపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి కూటమికి చెందిన 40 మంది నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు నేతలకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

- మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 09 - 08 - 2025

# సంపాదకీయం

## విచక్షణ మరిచిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు తన మాట వినని దేశాలపై తోచిన మోతాదులో సుంకాలు వేయటం నిత్యకృత్యమైంది. ఈ క్రమంలో న్యాయం, ధర్మం, విచక్షణ, హేతుబద్ధత వగైరాలు లేవు. రెండోసారి దేశాధ్యక్షుడైనా తమ దేశం ఎవరెవరితో ఏ స్థాయి వాణిజ్యం నెరపుతున్నదో తెలియని ట్రంప్... వేరే దేశాలు ఎవరితో ఎలాంటి సంబంధాలు నెలకొల్పుకోవాలో, వద్దో నిర్ణయించటానికి తగుదునమ్మా అంటూ తయారయ్యారు. ఈనెల 1 నుంచి మన దేశంపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు లోగడ ప్రకటించిన ట్రంప్, వారం తిరగకుండానే మరో 25 శాతం మేర సుంకాలుంటాయని తాజాగా నిర్ణయించారు. ఇవిగాక పరోక్ష సుంకాలు మొదలవు తాయట. ఇవన్నీ 250 శాతం దాటినా దాటొచ్చని లోగడే ఆయన సెలవిచ్చారు. తన మాట నెగ్గటానికి కనిపించిందల్లా విసిరికొట్టే అల్లరిపిల్లల మొండిధోరణికీ, ట్రంప్ చేష్టలకూ తేడా ఉందా? తనకు రష్యా నచ్చలేదు గనుక ఆ దేశం నుంచి ముడి చమురు కొనరాదని ఆయన శాసిస్తున్నారు. ఉక్రెయిన్‌తో జగడం ఆపేయాలని పదే పదే కోరుతున్నా వినని రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై అక్కసుతో ఇవన్నీ చేస్తున్నట్టు అందరికీ కనబడుతోంది. కానీ అసలు కారణాలు వేరు. నిజానికి రష్యా చమురు కొని ప్రపంచమార్కెట్లు స్థిరంగా ఉండేలా చూడమని గతంలో చెప్పింది అమెరికాయే!ప్రేమాభిమానాలను అపాత్రదానం చేయకూడదు. ట్రంప్ వ్యవహారశైలి చూచాయగా తెలుస్తున్నా, తొలి దఫాలో ప్రధాని నరేంద్ర మోదీ ఆయన పట్ల సానుకూలంగా ఉన్నారు. దేశాల మధ్య సుహృద్భావ సంబంధాలకు సానుకూలత అవసరమే. కానీ దానికి కూడా అవధులుంటాయి. 2019 సెప్టెంబర్‌లో అమెరికాలోని టెక్సాస్‌లో 'హౌడీ మోదీ' కార్యక్రమమైనా,ఆ మరుసటేడాది ట్రంప్ భారత్ సందర్శించినప్పుడు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన 'నమస్తే ట్రంప్' అయినా దౌత్య పరిమితులు దాటాయన్న విమర్శలు వచ్చాయి. ప్రభుత్వం సంగతి సరే... పౌరులు కూడా ఆ మాదిరే ఉన్నారు. అమెరికాలోని కొందరు ఎన్నారైలు ఆయన దేశాధ్యక్షుడు కావాలని యజ్ఞయాగాదులు చేశారు. అంతేకాదు... ప్యూ రీసెర్చ్ సంస్థ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక ప్రపంచ వ్యవహారాల్లో ట్రంప్ వ్యవహారశైలిపై 24 దేశాల్లో 28,333 మందిని సర్వే చేస్తే సగం మంది భారతీయులు ఆయనపై విశ్వాసం వ్యక్తపరిచారట. ఆ సంగతి అప్పట్లో ఆ సంస్థ ప్రకటించింది. టర్కీ, జర్మనీ, మెక్సికో లాంటి దేశాల్లో మాత్రం అత్యధికులు (80 శాతం పైగా) ట్రంప్‌పై నమ్మకం లేదని తెలిపారు. ఈ ఫలితాల్లో మనం హంగేరి, ఇజ్రాయెల్, నైజీరియా, కెన్యాల సరసన చేరాం.అయితే ట్రంప్ వికృత విన్యాసాలు గమనించాక మోదీ ఆయన విషయంలో దృఢవైఖరి ప్రదర్శిస్తున్నారు. అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి అన్నదాతల, మత్స్యకారుల ప్రయోజనాలను విస్మరించే ప్రశ్నే లేదని గురువారం ఆయన మరోసారి కుండబద్దలు కొట్టారు. ఇందుకు వ్యక్తిగతంగా మూల్యం చెల్లించాల్సి వచ్చినా సిద్ధమేనన్నారు. మోదీ, ట్రంప్‌ల మైత్రి గురించి ఉన్న అభిప్రాయంతో సుంకాల ఒప్పందంలో అమెరికాదే పైచేయి అవుతుందనుకున్న మన విపక్షాలకు ఇది నిరాశ కలిగించే పరిణామమే. దేశంలో 70 కోట్లమంది ప్రజానీకం ఆధారపడి బతికే రంగాలను విదేశాలకు గంపగుత్తగా అప్పగించే దుస్సాహసం ఎవరైనా చేయగలుగుతారా? పైగా అవి జన్యుమార్పిడి చేసినవి. ఆ చెత్త మన మార్కెట్లను ముంచెత్తితే కలిగే దుష్పరిణామాల గురించి చాన్నాళ్లుగా పర్యావరణవాదులు చెబుతూ వచ్చారు. తమ సాగు, పాడి ఉత్పత్తులపై అసలు సుంకాలే విధించరాదన్నది ట్రంప్ ఆంతర్యం. ఆశపడటం సహజం... కానీ అది దురాశగా మార రాదని ఆయన గారికి చెప్పేదెవరు? 'జీరో' సుంకాల సంగతి బహిరంగంగా చెబితే నలుగురూ నోళ్లు నొక్కుకుంటారని ట్రంప్ భయపడి రష్యా%-%ఉక్రెయిన్ యుద్ధాన్ని సాకుగా చూపుతూ, రష్యా నుంచి ముడిచమురు కొనుగోళ్లు ఆపాలన్న రాగం అందుకున్నారు. ఏ సరుకు ధరైనా మార్కెట్ శక్తులు నిర్ణయించే వర్తమానంలో రష్యా నుంచి చవగ్గా కొనరాదని, దాన్ని హెచ్చు ధరకు అమ్మ రాదని ఆంక్షలు విధించాలని చూడటం ట్రంప్ తెలివితక్కువతనం. అమెరికా ఇన్నాళ్లూ ప్రవచించిన ప్రపంచీకరణకు వ్యతిరేకం. పైగా చైనాతో పోలిస్తే మన ముడిచమురు కొనుగోళ్లు తక్కువ. అయినా ఆ దేశంపై ట్రంప్ సానుకూలంగా ఉన్నారు.ట్రంప్ పాత, కొత్త సుంకాలు అమలైతే భారత్ జీడీపీపై 0.6 శాతం ప్రభావం పడుతుందని ప్రముఖ మదుపు సంస్థ గోల్డ్‌మాన్ శాక్స్ ప్రకటించింది. ఇదిగాక వాణిజ్య అనిశ్చితి వల్ల పరోక్ష ప్రభావం ఉండొచ్చని ఆ సంస్థ చెబుతోంది. మొత్తానికి ట్రంప్ ఇదే మంకుపట్టుతో ఉంటే మనకు ఏదోమేర సమస్యలుండక తప్పదు. ఈ వైరం మనం కోరుకున్నది కాదు. అయినా వచ్చి పడింది. కనుక కలిసికట్టుగా ఉండి ఎదుర్కొనటమే ఏకైక మార్గం.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

మొదటి పేజి తరువాయి

వర్షాకాలంలో వేసవి తరహా వాతావరణంతో అవస్థలు పడుతున్న రాష్ట్ర ప్రజలకు ఉపశమనం లభించనుంది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుగ్గా మారేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో శనివారం తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు జోరందుకుంటాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రాబోయే రెండు వారాల్లో ఎక్కువ రోజులు వర్షాలు కురిసేందుకు అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఈ నెల 13 నాటికి అల్పపీడనం : రాష్ట్రంలో ఆగస్టు నెల ప్రారంభం నుంచి వేడి, ఉక్కపోత వాతావరణం నెలకొంది. పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల కారణంగా మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో శుక్రవారం నుంచి ఎండ తీవ్రత తగ్గే అవకాశముందని, ఈ సీజన్ చివరి వరకు రుతుపవనాలు చురుగ్గా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వారం రోజులుగా పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు క్రమంగా



పెరుగుతున్నాయి. దీంతో ఈ నెల 13 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. ఇది పశ్చిమ దిశగా కదులుతుందని అంచనా. తర్వాత వెనువెంటనే అల్పపీడనాలు ఏర్పడతాయని, తుపాన్లుగా బలపడే పరిస్థితులు ఉన్నాయని కొన్ని వాతావరణ నమూనాలు అంచనా వేస్తున్నాయి. 215.6 మి.మీ. వర్షపాతం నమోదు : రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత రాష్ట్రంలో ఇప్పటి వరకు చెప్పుకోదగ్గ వర్షాలు పడలేదు. జూన్, జులై నెలల్లో రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర అభివృద్ధి, ప్రణాళిక సొసైటీ వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం జూన్ 1 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో సగటున 288.8 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 215.6 మి.మీ. నమోదైంది. 'ఈ నెలలో విస్తారంగా వర్షాలు కురిసేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. గతంలో మాదిరిగా ఏకధాటిగా వాన కురిసే పరిస్థితులు తక్కువ. సెప్టెంబరు నాటికి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుంది' అని ఐఎండీ మాజీ డైరెక్టర్ జనరల్ కేజే రమేశ్ పేర్కొన్నారు. నేడు, రేపు భారీ వర్షాలు : రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో శుక్ర, శనివారాల్లో, తర్వాత మంగళ, బుధవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శుక్రవారం పల్నాడు, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. గురువారం నెల్లూరు, కోనసీమ, కాకినాడ, వైఎస్సార్ కడప, అనకాపల్లి, ప్రకాశం, అనంతపురం, ఏలూరు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా నెల్లూరు జిల్లా వింజమూరులో 73.5 మి.మీ. వర్షపాతం నమోదైంది.

# ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే... మీపై మేం దాడి చేస్తాం

మొదటి పేజి తరువాయి

ఇది కేవలం తన గొంతు కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి అఫిడవిట్ కోరారని, కానీ తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. "రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు'. ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారు. అంటే మీరు పేదలపై దాడి చేస్తున్నారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకోవచ్చని అనుకుంటే పొరపాటే. సమయం పట్టొచ్చు, కానీ మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటాం" అని రాహుల్ హెచ్చరించారు. బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని కేవలం ఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై తాము దృష్టి సారించామని, అక్కడే బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మహాదేవపురలో మొత్తం 6.5 లక్షల ఓటర్లు ఉంటే, అందులో 1.25 లక్షల ఓట్లను దొంగిలించారు. అంటే ప్రతి ఆరుగురిలో ఒక



ఓటును తారుమారు చేశారు" అని ఆయన వివరించారు. ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని రాహుల్ ఆరోపించారు.

1. సుమారు 12,000 మంది నకిలీ ఓటర్లు ఐదారు పోలింగ్ బూత్‌లలో ఓటు వేశారు.

2. దాదాపు 40,000 ఓట్లను నకిలీ ఐడీలతో నమోదు చేశారు.

3. ఒకే ఇంటి చిరునామాపై వందల ఓట్లు నమోదు చేశారు. ఒక బీజేపీ నేత ఇంట్లో 40 మంది ఓటర్లు ఉన్నట్లు చూపగా, తాము వెళ్లి చూస్తే అక్కడ ఎవరూ లేరని తెలిపారు.

4. దాదాపు 4,000 మంది ఓటర్లకు ఫొటోలు లేవని, ఉన్నా అవి అస్పష్టంగా ఉన్నాయని చెప్పారు.

5. ఫారం 6 ద్వారా కొత్తగా చేర్చిన 34,000 ఓట్లలో చాలా మంది 89 నుంచి 95 ఏళ్ల మధ్య వయసు వారే ఉండటం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగం కోసం పనిచేయాలి కానీ, బీజేపీ కోసం కాదని రాహుల్ గాంధీ హితవు పలికారు. దేశవ్యాప్త ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, పోలింగ్ వీడియో రికార్డింగ్‌లను విడుదల చేస్తే, ఈ మోసం కేవలం కర్ణాటకకే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా జరిగిందని నిరూపిస్తామని ఆయన సవాల్ విసిరారు. ఈ పోరాటంలో తాను ఒంటరి కాదని, దేశంలోని ప్రతిపక్షాలన్నీ ఇదే ప్రశ్నను లేవనెత్తుతున్నాయని, ఈసీ వెంటనే డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు.

# బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు'

మొదటి పేజి తరువాయి

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

**ఎందుకిలా అంటే..**

బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారంటూ ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుంది. అంతేకాదు.. అందుకు సంబంధించిన ఓ ఆడియో సైతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సరిగ్గా అలాంటి వేళ.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, అబ్రహం.. ఇప్పటికే ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. వారిద్దరు బీజేపీలో చేరేందుకు ముహూర్తం ఖారరైనట్లు తెలుస్తోంది.

**పార్టీని ముంచిన లేఖ..**

ఇంకోవైపు.. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీన వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సభ సక్సెస్ అయింది. ఆ కొద్ది రోజులకే తన తండ్రి,బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. ఈ లేఖలో పలు అంశాలపై ఆమె చర్చించింది. అంతేకాకుండా.. మాజీ సీఎం కేసీఆర్ చుట్టు దయ్యాలు చేరాయంటూ ఆమె వ్యాఖ్యానించింది. దీంతో ఈ లేఖను లక్ష్యంగా చేసుకుని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీలు.. బీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా చేసుకుని విమర్శలు సంధించాయి. దీంతో బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గంగా చోటు చేసుకున్న పరిణామాలన్నీ.. ఈ విమర్శలతో బహిర్గతమైనట్లు అయింది.

**భవిష్యత్తుపై నమ్మకం లేక..!**

అదీకాక.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అందించిన నివేదికల్లో అసలు సిసలు సూత్రధారి ఎవరనేది ఇప్పటికే ప్రజల్లోకి బలంగా వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో బీఆర్ఎస్ భవిష్యత్తుపై ఆ పార్టీలోని పలువురు నేతల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు పార్టీ మారాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

**ఆ ఇద్దరినీ సమాజం క్షమించదు**

ఆ డబ్బు ఏమైందో తెలియదని చాలా మంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు సీజ్ చేసి పట్టుకున్నారన్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారని సంజయ్? ఆరోపించారు. రూ.20 కోట్లు దొరికితే కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు అవుతాయన్నారు. రూ.వేల కోట్లు అక్రమాలు జరిగితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? అని ప్రశ్నించారు. ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుందని సిట్ అధికారులు నిజయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదని బండి సంజయ్? వివరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతాఅని అన్నారు. ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారని ప్రశ్నించారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారని, నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు అని బండి సంజయ్? ఆక్షేపించారు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదు అని దుయ్యబట్టారు.

## కూటమి నేతలంతా కలిసి
# పులివెందులను గెలుచుకురండి

తదితర నేతలు పాల్గొన్నారు. గత టీడీపీ హయాంలోనే పులివెందులకు కృష్ణా జలాలు అందించి పంటలను కాపాడామని చంద్రబాబు తెలిపారు. ఇప్పుడు పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని... జగన్ కూడా చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# హోటళ్లకు మంత్రి నాదెండ్ల హెచ్చరిక
# నాణ్యత లోపిస్తే కఠిన చర్యలే!

ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన తనిఖీలలో వెలుగు చూసిన వాస్తవాలు ఆందోళన కలిగిస్తున్నాయని మంత్రి తెలిపారు. అక్కడ తనిఖీ చేసిన 51 రెస్టారెంట్లలో ఏకంగా 44 చోట్ల ఆహార నాణ్యతా నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నట్లు అధికారులు గుర్తించారని ఆయన వివరించారు. పాడైపోయిన ఆహారాన్ని వడ్డించడం, పరిశుభ్రత పాటించకపోవడం, హానికర రంగులు వాడటం వంటి అనేక లోపాలను గుర్తించి, వాటిపై చర్యలకు అవసరమైన ఆధారాలు సేకరించినట్లు పేర్కొన్నారు. "కొన్ని హోటళ్ల నిర్వాహకులు నాసిరకం, హానికరమైన పదార్థాలను వంటకాలలో కలుపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. దీనివల్ల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు" అని నాదెండ్ల మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం కూడా చర్చించిందని, నిబంధనలు పాటించని సంస్థలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలను ముమ్మరం చేస్తామని, నిబంధనలు మీరినట్లు తేలితే ఎంతటి పెద్ద సంస్థలపై అయినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజలు కూడా బయట ఆహారం తీసుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యతపై ఏమాత్రం అనుమానం వచ్చినా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఆధారాలు చూపించు, లేదంటే క్షమాపణ చెప్పు

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై చేసిన ఆరోపణలను 48 గంటల్లోగా వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తానని కేటీఆర్ గట్టిగా హెచ్చరించారు. ఈ మేరకు త్వరలోనే ఆయనకు అధికారికంగా లీగల్ నోటీసులు పంపనున్నట్లు స్పష్టం చేశారు.కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాజకీయ లబ్ధి కోసమే తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సంబంధించి ఒక్కటంటే ఒక్క ఆధారం ఉన్నా బయటపెట్టాలని సవాల్ విసిరారు. కేవలం తన ఢిల్లీ బాస్‌లను మెప్పించడం కోసమే బండి సంజయ్ ఇలాంటి వీధి డ్రామాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ తీరుపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న వ్యక్తికి ఇంటెలిజెన్స్ పనితీరుపై కనీస అవగాహన అటుంచి, సాధారణ పరిజ్ఞానం కూడా లేదు. ఆయన వ్యాఖ్యలు హద్దులు మీరుతున్నాయి" అని విమర్శించారు. "ఢిల్లీ బాస్‌ల చెప్పులు మోసినంత సులభం కాదు బాధ్యతాయుతమైన మంత్రి పదవిని నిర్వహించడం," అంటూ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ చేస్తున్న అసత్య ప్రచారాలు ఆయన స్థాయిని మరింత దిగజార్చుతున్నాయని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

# ఆ ఇద్దరినీ సమాజం క్షమించదు



వ్యాపారులు, సినీ నటులు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి సంజయ్? అన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారని బండి సంజయ్ అన్నారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారని ఆరోపించారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే తనకే సిగ్గనిపించిందన్నారు. వారిద్దర్నీ సమాజం క్షమించదని, ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారని, క్షణక్షణం బాధపడాలన్నారు. తమ కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారని వివరించారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందని బండి సంజయ్? ఆరోపించారు. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని విమర్శించారు. ఫోన్? ట్యాపింగ్? ద్వారా వేలకోట్లు దోచుకున్నారు : ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్? ఆరోపించారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు పట్టుకున్నారని గుర్తుచేశారు. ా

## ఎస్సీఓ సదస్సుకు రండి...
# మోదీకి ఆహ్వానం పలికిన చైనా

శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు వస్తున్న ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్నట్లు చైనా శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఈ ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి భారత ప్రధాని మోదీ వస్తున్న విషయాన్ని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బీజింగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ధ్రువీకరించారు. "ఎస్సీఓ టియాంజిన్ సదస్సు కోసం ప్రధాని మోదీ చైనాకు రావడాన్ని మేము స్వాగతిస్తున్నాం. అన్ని సభ్య దేశాల సమష్టి కృషితో ఈ సదస్సు విజయవంతమవుతుందని, ఎస్సీఓ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని విశ్వసిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాదాపు నాలుగేళ్ల పాటు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగాయి. అయితే, ఇటీవలే వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి గస్తీ విషయంలో ఇరు దేశాల మధ్య ఒక అంగీకారం కుదరడంతో ప్రతిష్టంభన వీడింది. ఈ సానుకూల వాతావరణంలోనే ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది. 2019 తర్వాత మోదీ చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటనకు ముందు, ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవలే చైనాలో పర్యటించారు. ముఖ్యంగా, ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడాలని, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్ దోవల్ ఎస్సీఓ భద్రతా సలహాదారుల సమావేశంలో గట్టిగా నొక్కి చెప్పారు. భారత్, చైనా, రష్యా, పాకిస్థాన్ సహా మొత్తం పది దేశాలు సభ్యులుగా ఉన్న ఎస్సీఓను 2001లో స్థాపించారు. ఈసారి టియాంజిన్‌లో జరిగే సదస్సు, సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా వెల్లడించింది. సుమారు 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమాలలో పాల్గొననున్నారు.

## వైసీపీకి పులివెందులలో
# ఓటమి భయం పట్టుకుంది



పులివెందులలో వైసీపీ నాయకులు ఓటమి భయంతో డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని రాష్ట్ర మంత్రి సవిత తీవ్రస్థాయిలో ఆరోపించారు. జడ్పీటీసీ ఎన్నికల్లో ఓడిపోతామనే ఆందోళనతోనే వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా గందరగోళం సృష్టిస్తూ, ఆ నిందను టీడీపీపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆమె విమర్శించారు. పులివెందులలో నెలకొన్న పరిస్థితులపై మంత్రి సవిత మాట్లాడుతూ, "వైసీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు, బెదిరింపుల కారణంగా వైఎస్ వివేకానంద రెడ్డి జయంతి కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆయన కుమార్తె సునీత కూడా భయపడుతున్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న దాడుల వెనుక వైసీపీ నేతలే ఉన్నారు. వారే దాడులు చేయించి, దాన్ని టీడీపీకి అంటగట్టాలని చూస్తున్నారని సునీత ఆవేదన వ్యక్తం చేశారు" అని సవిత తెలిపారు. పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు. "గత ఏడాదిగా పులివెందులలో ప్రశాంత వాతావరణం నెలకొంది. మా సూపర్‌సిక్స్ పథకాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ సానుకూలతల నేపథ్యంలో ఇక్కడి రెండు స్థానాలనూ టీడీపీ కైవసం చేసుకుంటుంది. ఈ నిజాన్ని జీర్ణించుకోలేకే వైసీపీ నేతలు ధర్నాలు చేయడం, పోలీసులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు. 'జగన్ రప్పా.. రప్పా' వంటి నినాదాలు, వైసీపీ నేతల అసభ్యకర వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, టీడీపీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యబద్ధంగానే ఎన్నికలను ఎదుర్కొంటుందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# రాష్ట్రానికి ఉపయోగపడే ఒక్క పనైనా చేయండి

ఫోన్ ట్యాపింగ్ కేసుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ చేత విచారణ జరిపించాలని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడేనని... అయినా ఈ కేసులో ఇంత వరకు ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదని విమర్శించారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కౌంటర్ ఇచ్చారు.జరిగిన అవినీతిని, తప్పులను బయటపెట్టడం తప్ప అరెస్టులు చేయడం తమ ఉద్దేశం కాదని జగ్గారెడ్డి అన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడుతూ ఇంకెంత కాలం వెళ్లదీస్తారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా పని చేసే అవకాశం వచ్చిందని... రాష్ట్రానికి ఉపయోగపడే ఒక్క పనైనా చేయాలని హితవు పలికారు. ఎవరితో ఎవరికి చీకటి ఒప్పందాలు ఉన్నాయో తెలంగాణ సమాజానికి తెలుసని అన్నారు.

# ఆదిమ గిరిజనులది త్యాగాల చరిత్ర

## పోరుగడ్డగా మలుచుకున్న నిర్మల్
## నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం
## వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్
## విశ్లేషణ 9848559863

**నిర్మల్:ఆగష్టు 08:తెలంగాణ సేన న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న అదిమ గిరిజనుల తమ ప్రత్యేక సంస్కృతి, జీవనశైలితో గుర్తింపు పొందారు. మన దేశంలోనూ ఆదివాసి గిరిజనులు తమ చరిత్ర, పోరాటాలకు ప్రసిద్ధి చెందారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 9న జరుపుకునే ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా వారి గొప్పదనాన్ని గుర్తు చేసుకుంటాం. ఈ రోజు కేవలం ఒక వేడుక కాదు, తరతరాలుగా తమ ఉనికిని, హక్కులను కాపాడుకోవడానికి వారు చేసిన పోరాటాలకు, త్యాగాలకు ఒక నివాళి. తెలంగాణ రాష్ట్రంలో గోండు, నాయక పోడు, తోటి, మన్నెవర్, ఆంధ్, కోలాం, కోయ, పరదాన్, మరియు చెంచు వంటి తొమ్మిది ప్రధాన తెగలు తమదైన జీవన విధానంతో, అడవులతో పెనవేసుకున్న బంధంతో జీవిస్తున్నారు. వీరంతా తమ ప్రత్యేకమైన భాషలు, జానపద కళలు, ఆచార వ్యవహారాలతో తెలంగాణ సంస్కృతికి అపారమైన గొప్పదనాన్ని చేకూరుస్తున్నారు. వారి పాటలు, నృత్యాలు ప్రకృతితో వారికున్న అనుబంధాన్ని, జీవితంలోని కష్టసుఖాలను ప్రతిబింబిస్తాయి.



### ఆదివాసి గిరిజనుల పోరాట స్ఫూర్తి మరువలేని త్యాగాలు

బ్రిటిష్ పాలకుల నిరంకుశత్వంపై, నిజాం రాజుల దౌర్జన్యాలపై తెలంగాణ గిరిజనులు గళమెత్తారు. వారి పోరాటాలు అణచివేతకు వ్యతిరేకంగా ఎగిరిన ఆత్మగౌరవ జెండాలు. నిర్మల్ రాంజీ నాయకత్వంలో ఆదివాసీల పోరాటం నిర్మల్ కేంద్రంగా పోరాడిన రాంజీ, బ్రిటిష్ సైన్యానికి వ్యతిరేకంగా అనేక సాయుధ పోరాటాలు చేసి, వందల మంది ఆదివాసులను సమీకరించి స్ఫూర్తినిచ్చారు. 1860లో నిర్మల్ పట్టణంలోని ఎల్లపల్లి రోడ్డులోని ఒక చెరువు పక్కన ఉన్న వెయ్యి గూడల మర్రి చెట్టుకు ఆయనతో పాటు వెయ్యి మందికి పైగా ఆదివాసీ వీరులను ఉరితీసి, బ్రిటీష్ పాలకుల అణచివేతను ప్రపంచానికి చూపించారు. ఈ చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడ ఒక మ్యూజియం ఏర్పాటు చేయకపోవడంపై ఆదివాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆనాడు హోం శాఖ మంత్రి అమిత్ షా తాము అధికారంలోకి వస్తే అక్కడ తూపాలు ఏర్పాటు చేసి, మ్యూజియం నిర్మిస్తామని ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారని వారు ఆవేదన చెందుతున్నారు. నేటికీ నిర్మల్‌లోని ఆ మర్రిచెట్టు సాక్షిగా ఆ పోరాటం సజీవంగా ఉంది. ప్రతి సంవత్సరం ఆగస్టు 9న, నిర్మల్ ఆదివాసులు ఆ వీరుడికి నివాళులు అర్పిస్తారు.కొమరం భీమ్: "జల్, జంగల్, జమీన్" (నీరు, అడవులు, భూమి) అనే నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు కొమరం భీమ్. అటవీ సంపదపై గిరిజనులకు ఉన్న హక్కులను కాపాడటానికి ఆయన చేసిన ఉద్యమం చరిత్రలో ఒక గొప్ప అధ్యాయం. జోడేఘాట్ కేంద్రంగా జరిగిన ఆయన పోరాటాలు తెలంగాణ ప్రజల స్వాతంత్ర్య కాంక్షకు ప్రతీక.

సమ్మక్క సారక్క ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా జరిగే ఈ గొప్ప పండుగ, కేవలం ఒక జాతర మాత్రమే కాదు. గిరిజనుల ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తికి అది ఒక ప్రతీక. కాకతీయ రాజుల పాలనలో పన్నుల భారంతో విసిగిపోయిన గిరిజనులు సమ్మక్క, సారక్కల నాయకత్వంలో తిరుగుబాటు చేశారు. వారి త్యాగాలు తెలంగాణ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఈ జాతర ఇప్పుడు భారతదేశంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా గుర్తింపు పొందింది.

### సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణలో సవాళ్లు

గిరిజన తెగలు తమ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అయితే, ఆధునికత, ఇతర సంస్కృతుల ప్రభావం, ప్రభుత్వాల నుంచి సరైన ప్రోత్సాహం లేకపోవడం వంటి కారణాల వల్ల వారి ప్రత్యేకత మసకబారుతోంది. వారి భాషలు, జానపద కళలు, ఆచారాలు క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో, గిరిజన దినోత్సవం రోజున వారి చరిత్రను, సంస్కృతిని గురించి అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

### అంతర్జాతీయ గిరిజన దినోత్సవం చరిత్ర, ప్రాధాన్యత

గిరిజనుల హక్కులను కాపాడాలనే లక్ష్యంతో 1994లో ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. 1982 ఆగస్టు 9న ఐక్యరాజ్యసమితి గిరిజన ప్రజల హక్కులపై మొదటి అంతర్జాతీయ కార్యవర్గ సమావేశం జెనీవాలో నిర్వహించింది. ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఆగస్టు 9వ తేదీని ఎంపిక చేశారు. మొదటిసారిగా 1995, ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా దీనిని జరుపుకున్నారు. ఈ సంవత్సరం థీమ్: ఆదివాసీ ప్రజలు - స్థిరమైన అభివృద్ధికి చోదకశక్తి. ఈ థీమ్ పర్యావరణ పరిరక్షణలో ఆదివాసీల పాత్రను గుర్తు చేస్తుంది.ప్రపంచ గిరిజన దినోత్సవం కేవలం వేడుక మాత్రమే కాదు, గిరిజనుల పోరాటాలకు, వారి హక్కులకు, సంస్కృతికి గుర్తింపుగా జరుపుకునే ఒక గొప్ప రోజు. తెలంగాణ గిరిజనుల గొప్ప చరిత్ర, వారి పోరాట స్ఫూర్తిని, త్యాగాలను ఈ రోజున స్మరించుకోవడం మనందరి బాధ్యత. వారి సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడటం మనందరి కర్తవ్యం. ఈ అమూల్యమైన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రభుత్వాలు, సమాజం కలిసి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# గాంధీ-అంబేద్కర్‌ల ఆశయాలు సాధిస్తాం!
# వక్రీకరించబడిన మహనీయుల చరిత్రను బహిర్గతం చేద్దాం!

## రణభేరి రాష్ట్ర కన్వీనర్ డా. ముప్పారం ప్రకాశం

**తెలంగాణ సేన న్యూస్ :** సంగారెడ్డి జిల్లా తార డిగ్రీ కళాశాలలో అంబేద్కర్,గాంధీజీల మధ్య సమాజంలో నెలకొన్న అబద్ధాలను బద్దలుకొట్టడానికి, మనువాదానికి, కుల, మత విద్వేషానికి వ్యతిరేకంగా జైభారత్ సామాజిక విప్లవ రణభేరి పనిచేస్తోందని. రాష్ట్ర కమిటీ కన్వీనర్ ఖదిజ్ఞాసి డాక్టర్ ముప్పారం ప్రకాశం విద్యార్థులతో మాట్లాడారు..శుక్రవారం సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని తారా డిగ్రీ కళాశాలలో జరిగిన సన్నాహక సమావేశంలో అనంతరం ఆ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ల, కరపత్రాల ఆవిష్కరణ అనంతరం జరిగిన సమావేశంలో ప్రకాశం మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 'గాంధీ %-% అంబేద్కర్ల ఆశయాలు సాధిద్దాం! మనువాదాన్నీ, మతోన్మాదాన్నీ, కులోన్మాధాన్ని అంతం చేద్దాం!' అనే లక్ష్యంతో జైభారత్ సామాజిక విప్లవ రణభేరి పేరిట 100 బహిరంగ సభలు నిర్వహిస్తున్నమని అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 17 తారీఖున మొదటి సభ జోగిపేట్ లో నిర్వహిస్తున్నామని ఈ సభలో మెరుగైన సమాజ నిర్మాణాన్ని కోరే అందరూ హాజరు కావాలని అన్నారు.నేటి రాజకీయ పార్టీల స్వార్థానికి ఎస్సీ, ఎస్టీ, బీసీలు ప్రతీఘాత విష శక్తుల పదాతి దళంగా మారవద్దు అని సామాజిక విప్లవ సమర వీరులుగా పోరాడడానికి తమతో కలిసి రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కులోన్మాదం, మతోన్మాదం అని.ఈ సమస్యలపై జైభారత్ నిరంతరంగా పోరాటం చేస్తోందని అన్నారు. దేశం కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన గాంధీజీని మతోన్మాదులు దేశానికి శత్రువుగా చిత్రీకరిస్తున్నారని అన్నారు.దీన్ని జైభారత్ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ మొదటి నుండి కుల వ్యవస్థకు అనుకూలంగా..మనువాదానికి మద్దతుగా నిలవడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు రిజర్వేషన్ల కి వ్యతిరేకం అని అన్నారు.అలాగే పూనా పాక్ట్ విషయంలో గాంధీజీ పట్ల ఎస్సీ సమాజంలో ఉన్న అపోహలను సంపూర్తిగా తొలగించేందుకు.గాంధీ, అంబేద్కర్ లు శత్రువులు కారు అనడానికి రణభేరి సభలు ఒక చరిత్రగా నిలుస్తాయని అన్నారు. గాంధీ చేసిన దీక్ష రిజర్వేషన్లకి వ్యతిరేకం కాదు.. కేవలం విడి నియోజకవర్గాలకు మాత్రమే వ్యతిరేకం అని అన్నారు. అలాగే విడి నియోజక వర్గాల ద్వారా కేంద్ర అసెంబ్లీ లో దళితుల సీట్లు 71 నుంచి 148కి పెరిగిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సాహసం జిల్లా కార్యదర్శి పల్లె కిరణ్ కుమార్, ప్రముఖ న్యాయవాది మాతంగి చిరంజీవి, జై భారత్ సామాజిక విప్లవ రణభేరి నాయకులు పల్లే కిషోర్ కుమార్, శివకుమార్, రాబర్ట్ ప్రవీణ్, రోహిత్, దినకర్, దయాకర్, రమేష్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# న్యూ ఇందిరానగర్ కాలనీలో శ్రీ లలితా త్రిపుర సుందరిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి ఆగష్టు 08 :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం లోని శాలపల్లి ఇందిరానగర్ గ్రామా పంచాయతి పరిధిలో గల న్యూ కాలనీలో కొలువుతీరిన శ్రీ లలితా త్రిపుర సుందరిదేవి ఆలయంలో నేడు వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని వందలాది మంది భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది.దిన దిన అభివృద్ధితో అమ్మవారి మహిమలతో కొలిచిన భక్తులకు కొంగు బంగారంగా నిలుస్తుంది.శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి ఆలయంలో శివుడు, గణపతి, సుబ్రమణ్యస్వామి, జోడి నాగేంద్ర స్వామి,అనుసంధాన దేవత మూర్తులు కొలువై వున్నాయి . ఆలయ ప్రధాన అర్చకులు రేవూరి కళ్యాణ్ రామ్ శర్మ మాట్లాడుతు దినదినం భక్తుల రద్ది పెరుగుతుంది భక్తులు ముడుపులు కట్టి అమ్మవారిని కోతున్న కోరికలను అ జగన్మాత తీరుస్తుంది.ఆలయంలో ప్రతి శుక్రవారం అన్నదానం, కుంకుమ అర్చనలు,అక్షర అభ్యసలు,అమ్మవారి పారాయణం లాంటి కార్యాలు నిత్యం జరుగుతున్నాయి. ఆలయము నిర్మించి 12 సంవత్సరాలు అవుతుంది ఆలయ స్థల ధత ముక్క బుచ్చి మల్లయ్య వారి కుటుంభం దేవాలయ నిర్మాణానికి 20 గుంటల స్థలాన్ని దానం చేసారు.ఆలయ నిర్మాణం మా తండ్రి రేవూరి కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది అని తెలిపారు.ముక్యంగా సమస్త భక్త జనం కోరిన కోరికలు తీర్చే ఆ జగన్మాత లలిత దేవి ఇప్పుడు భక్తుల నుంచి సహాయాన్ని ఆశిస్తుంది అని ఆలయ అర్చకులు తెలిపారు దిన దిన భక్తజనం పెరుగుతుండడంతో భక్తులకు కనీసం సావకార్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని, ఆలయంలో నిత్యం ప్రతి శుక్రవారం అన్నదానం నిర్వహిస్తుండడంతో వంట గదులు,స్టోర్ రూమ్,ఆలయ పూజారికి గది,బోర్,ఆలయం వెనుకాల షెడ్డు నిర్మాణం కు ఆలయ అభివృద్ధికి భక్తులనుంచి ఆ జగన్మాత సహాయాన్ని కోరుతుంది అని తెలిపారు,కనీసం అర్చకులకు ఎలాంటి జీత భత్యాలు లేకుండా గుడిని నమ్ముకొని ఆ జగన్మాత సేవలోనే తన జీవనం కొనసాగు తుంది అని భార్య పిల్లలతో కిరాయి వుంటూ అమ్మవారి సేవలు చేస్తూ కాలనీ గడుపుతున్న అని వివిధ పార్టీల నాయకులూ స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రజా ప్రతినిధులు,వ్యాపార వేత్తలు భక్తులు అమ్మవారి ఆలయ అభివృద్ధిలో పలు పంచుకోవాలని,అమ్మవారి కరుణ కటాక్షం ఎప్పుడు మీపై ఉంటుంది అని ఆలయ ప్రధాన అర్చకులు కళ్యాణ్ రామ్ శర్మ కోరారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ఉచిత అల్పార పంపిణీ

**తెలంగాణ సేన న్యూస్ :** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రతిరోజు ఉదయం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పార పంపిణీ శుక్రవారం 5వ సంవత్సరం 39 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా,లయన్ మల్లేశం గౌడ్, లయన్ డాక్టర్ కుమారస్వామి,లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ దవాఖాన వద్ద ప్రతి రోజు ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు నుండి వచ్చే 15 రోజుల వరకు కీర్తిశేషులు అర్థం రాజ్యలక్ష్మి అర్థం నారాయణ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు బోగేష్ కోడలు రజని దంపతులు వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే ఈరోజు లయన్స్ క్లబ్ ఫాస్ట్ డైరెక్టర్. ఎస్ ఎస్ శ్యామ్ కుమార్ ,లయన్ తలకొక్కుల మధుసూదన్, ఆర్యవైశ్య సీనియర్ నాయకులు దూబకుంట లక్ష్మణ్ పుట్టినరోజు సందర్భంగా అల్పాహారంతో పాటు, అరటి పండ్లు బ్రెడ్,పులిహోర పంపిణీ చేయడం జరిగిందని,అలాగే రాఖీ పండుగ సందర్భంగా ఉచితంగా రాఖీలు పంపిణీ చేయడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో లయన్ పరమేశ్వర చారి,లయన్ నేతి శ్రీనివాస్, తాటి రాములు, దొంతుల సత్యనారాయణ, టీచర్ సంతోష్, మధుసూదన్, బోగేష్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ వెంకటేశ్వర స్వామి ఐదో రోజు బ్రహ్మోత్సవాలలో..కత్తి కార్తిక గౌడ్



**తెలంగాణ సేన న్యూస్ :** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు శ్రీ.వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా, ఐదవ రోజున మహాపూర్ణహుతి, కలశ ఉద్వాసన, కుంభ ప్రోక్షణ, చక్రస్నానం వంటి మహా పుణ్య కార్యాక్రమాలు ఘనంగా నిర్వహిం చబడ్డాయి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అక్క భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని,ప్రజల శాంతి,ఐక్యత, అభివృద్ధి కోసం ప్రార్థించారు.మరియు భక్తులతో మమేకమై ప్రేమ ఆప్యాయంగా పలకరిస్తూ శ్రీ.వెంకటేశ్వర స్వామి నీ ప్రార్థించడమైనది. భక్తులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# చేనేత మగ్గం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టి వై ఆర్ ఫౌండేషన్ చైర్మన్ టి రాజు

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో పద్మశాలి సంఘం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో చేనేత మగ్గం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్ర మంలో పాల్గొన్న టి వై ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు టి రాజు మాట్లాడుతూ గజ్వేల్ లో చేనేత మగ్గం విగ్రహ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇంత చక్కని కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, పద్మశాలి సమాజం అభ్యున్నతి కోసం, ప్రభుత్వాలు సహకరించాలని, చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు.



# శ్రీ నాగభూషణ విద్యాలయంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం



**బాసర, ఆగస్టు8 (తెలంగాణ సేన న్యూస్) :** బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం వైభవంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులు అమ్మవారి విగ్రహాలను అపురూపకంగా అలంకరించి ప్రత్యేకంగా పూజలు చేశారు. పండితుల ఆధ్వర్యంలో మంత్రోచ్చారణాల మధ్య వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ పవిత్రమైన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జారికొటే బాబురావు పాల్గొని పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. వరలక్ష్మి వ్రతం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కోరిన వరాలు నెరవేరాలని వరలక్ష్మిదేవి రూపంలో ఉన్న అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం విద్యార్థులకు వరలక్ష్మి వ్రత విశిష్టత తెలియజేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు బిల్లుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**ముధోల్:ఆగస్టు08(తెలంగాణ సేన న్యూస్) :** మండలంలోని ఎడ్ బిడ్ గ్రా మంలో జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకం కింద రూ . 7లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు వేయకుండా బిల్లులను స్వాహా చేసిన విషయం తెలిసిందే.కాగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు పనిచేయకుండా బిల్లు చేసుకున్న బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో ముధోల్ తహశీల్దార్ శ్రీలత ముధోల్ పోలిస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం నిధులను దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు.

# రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన శ్రీ గణేష్ మిఠాయి బండార్ యాజమాన్యం

**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద శ్రీ గణేష్ మిఠాయి భండార్ గత రెండు దశాబ్దాలకు పైగా వినియోగదారుల మన్నన పొందుతూ నాణ్యమైన వస్తువుల తో రుచికరమైన స్వీట్స్ , మిక్చర్ వినియోగ దారులకు అందజేస్తూ ప్రజాధరణ పొందిన గణేష్ మిఠాయి బండార్ వారు రాఖీ పండుగ సందర్భంగా కొత్త కొత్త రకాలు స్వీట్స్ సరసమైన ధరలకు అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు,అందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.




# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



**నిర్మల్ :ఆగష్టు8:తెలంగాణ సేన న్యూస్ :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 11 వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆ రోజు నుండి 18 వ తేదీ వరకు నులిపురుగుల నిర్మూలన కొరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలు మొదలుకొని, ప్రభుత్వ పాఠశాలను కళాశాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) మాత్రలు అందించాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 1,91,998 మందికి ఈ మాత్రలను అందించబోతున్న అంటూ తెలిపారు. ఏదైనా కారణాల వల్ల 11వ తేదీన ఆల్బెండజోళ్ మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీన మాప్ అప్ డే సందర్భంగా మాత్రలు అందించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారి నైయానా రెడ్డి, వైద్యశాఖ అధికారులు సౌమ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్ ఐఏఎస్‌తో ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్



**భైంసా, ఆగస్టు 8: తెలంగాణ సేన న్యూస్ :** భైంసా :సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్ ఐఏఎస్ గారిని ఆనందిత ఫౌండేషన్ చైర్మన్, మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ గారు, అనిల్ దుగ్గే మోటివేషన్ స్పీకర్ గారితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆనందిత ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న విద్యార్థుల మోటివేషన్ తరగతులు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణలు మరియు సామాజిక సేవా కార్యక్రమాల వివరాలను సబ్ కలెక్టర్ గారికి తెలియజేశారు. భవిష్యత్తులో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ విభాగాలతో సమన్వయంతో మరిన్ని కార్యక్రమాలను చేపట్టే ప్రణాళికలను వివరించారు.సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్ ఐఏఎస్ గారు ఈ కార్యక్రమాలపై సానుకూలంగా స్పందిస్తూ, "విద్యా వ్యవస్థను గాడిలోకి తీసుకువచ్చి, అందరి భాగస్వామ్యంతో ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో మార్పులు తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేస్తేనే విద్యా నాణ్యత పెరుగుతుంది" అని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గారికి పూల మొక్క, శాలువా మరియు ఆనందిత ఫౌండేషన్ మెమెంటో అందజేసి ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక మరియు స్ఫూర్తిదాయకంగా జరిగింది.ఈ కార్యక్రమం లో వాడేకర్ లక్ష్మణ్ ఆనంధిత ఫౌండేషన్ చైర్మన్ మోటివేషన్ స్పీకర్, అనిల్ దుగ్గే మోటివేషన్ స్పీకర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన ఫోటో క్రియేషన్ షాప్ కు చెందిన యజమాని ప్రవీణ్



**భైంసా:ఆగష్టు 08:తెలంగాణ సేన న్యూస్ :** భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో భైంసా గ్రామానికి చెందిన గీత అనే గర్భవతి మహిళకు రక్తం దానం చేసి ఆమె ప్రాణాన్ని కాపాడారు గీత అనే గర్భస్థ స్త్రీ కి బి పాజిటివ్ రక్తం అవసరమని శ్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ రోజా మేడం తెలిపిన వెంటనే స్పందించి ఆసుపత్రికి చేరుకొని రక్తాన్ని దానం చేయడం జరిగింది ఇతను ఇప్పటికే మూడుసార్లు రక్తదానం చేసి అందరి దృష్టిలో గొప్ప వ్యక్తిగా నిలిచాడు ఇతనికి భైంసా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్ గారు మరియు అనిల్ సార్ గారు అక్కడున్న ఇతర సిబ్బంది అభినందించారు అలాగే రక్త దానం చేసే గ్రూప్ సభ్యులకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

## చెట్లను కాపాడాలని రవీంద్ర విద్యార్థులు వినూత్న ప్రదర్శన



**ముధోల్:ఆగస్టు8(తెలంగాణ సేన న్యూస్) :** చెట్లను కాపాడితే జీవకోటికి మేలు జరుగుతుందని ముధో ల్ రబింద్ర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయి నాథ్ అన్నారు. శుక్రవారం మం డల కేంద్రమైన రబింద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు చెట్లకు రాఖీలు కట్టి వినూత్న ప్రదర్శన ను నిర్వహించారు.రాఖీ పం డుగను పురస్కరించుకొని చెల్లి అన్నకు రాఖీ కట్టితే చెల్లికి రక్ష ణగా ఉంటాడని అర్థం. అన్న చెల్లెల అనుబంధం మాదిరిగా చెట్లకు మానవులకు విడదీయ ని బంధాన్ని విద్యార్థులు తెలి యజేశారు.ఈ సందర్భంగా పా ఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడు తూ ప్రకృతిని కాపాడాలని సం దేశాన్ని విద్యార్థులు చెట్లకు రాఖీలను కట్టి వినూత్న ప్రదర్శ నను చేశారన్నారు. చెట్లను నరకడం ద్వారా వర్షాలు సకా లంలో కురవడం లేదన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. భవిష్యత్తు తరాల జీవితాలు అంధకారం కాకుం డా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కర స్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్, చైర్మన్ పోతన్న యాదవ్, భీ మ్ రావు దేశాయ్, ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ పాఠశాలలో వరలక్ష్మీ వ్రతం





**ముధోల్: ఆగస్టు8(తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ సరస్వ తి శిశు మందిర్ ఉన్నత పాఠ శాలలో శుక్రవారం వరలక్ష్మీ వ్ర తాన్ని పాఠశాల ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనం గా నిర్వహించారు.ముందుగా వేద పండితులు ప్రణీత్ శాస్త్రి, సిద్దేశ్వర స్వామి ఆధ్వర్యంలో లక్ష్మీదేవి అపురూపంగా అలంకరించి వేదమంత్రోచరణ ల మధ్య 112 మంది మహి ళల సాంప్రదాయబద్ధంగా సా మూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించి లక్ష్మీదేవికి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం మహిళలు ఒకరినొకరు వాయినాలను అందిపుచ్చుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రమైన మృతులతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తులు ఇంట్లో వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్ర మంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రాంత సేవా సంయోజక్ గౌరి గారి గంగారెడ్డి, పాఠశాల సమి తి కార్యదర్శి ధర్మపురి సుదర్శ న్,పాఠశాల ఉపాధ్యక్షులు రో ళ్ళ రమేష్, ప్రధానాచార్యులు సారథి రాజు, అకాడమిక్ ఇం చార్జీ స్వప్న శర్మ, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ జీనియస్ స్కూల్లో - ముందస్తు రక్షాబంధన్, వరలక్ష్మీ వ్రతం వేడుకలు







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 08 :** హుజురాబాద్ పట్టణం లోని అల్ఫోర్స్ జీనియస్ స్కూల్ లో శుక్రవారం రోజున ముందస్తు రక్షాబంధన్ పండుగను అలాగే వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టి సోదర, సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ, పరస్పర రక్షణ భావాన్ని చాటిచెప్పారు. అలాగే వరలక్ష్మీ వ్రతం సందర్భంగా బాలికలు సాంప్రదాయ వస్త్రధారణలో లక్ష్మి ,అమ్మవారి వేషధారణలో పాల్గొని పూజా కార్యక్రమాలు చేశారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగించేలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాఖీ పండుగని తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకుంటామని, తన పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సోదరి సోదర భావం కలిగేలా క్రమశిక్షణతో మెలుగుతారని అలాగే కేవలం మన సొంత వారితోనే కాకుండా అందరితో సోదర భావంతో మెలగాలని అప్పుడే మన భారతీయ సాంప్రదాయ విలువలతో మరింత ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజల మధ్యకి వచ్చాం ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుద్ రెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ ఆగస్టు 8 జడ్చర్ల :** ప్రజా పాలన వేదిక నేరుగా ప్రజలలో భేటీ అయిన ఎమ్మెల్యే ప్రజల బాధలు పంచుకోవడం పరిష్కారానికి కాంగ్రెస్ కట్టు ఉంది అన్నారు కాంగ్రెస్ ప్రజా పాలన బాధల నివారణ బలమైన పదులు ప్రజల ఆశయాలు కాంగ్రెస్ పార్టీ వాహకుడిగా నిలుచుందని ఎమ్మెల్యే అన్నారు ప్రజా పాలన ద్వారా ప్రజల్లో నేరుగా కలుస్తున్నామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి గారు నిన్న హైదరాబాద్ గాంధీ భవనంలో పాల్గొన్నారు సమస్యలపై బాధితుల అభిప్రాయాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రాధాన్యతతో పరిష్కరించిన సమీక్ష సంబంధిత అధికారులతో స్వయంగా చేసి తక్షణమే చర్యలు చేపట్టారు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజల దృష్టి కారణానికి ప్రతి క్షణంగా తెలుసుకున్నాము వారి సమస్యలు పరిష్కారమే మా పార్టీ లక్ష్యం ఈ ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుంది. ఇది కేవలం వినూత్న కార్యక్రమం కాదు. ప్రజల సమస్యలపై కట్టుబడి ఉన్న నాయకత్వం గుర్తించబడే వేదిక అని ఆయన తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశాలను ముందు ముందుకు తీసుకెళ్లి దిశగా నిరంతరం పనిచేస్తుందని ప్రజల మద్దతు సమస్యలు పరిష్కారంతో గట్టిగా మార్పు తీసుకొస్తున్నామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మి అమ్మవారికి చీర సారే సమర్పణ





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 08 :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశానుసారం వరలక్ష్మి శుక్రవారం పురస్కరించుకొని ఈరోజు హుజురాబాద్ వాసవి మెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వాసవి మాత అమ్మవారికి చీర, సరే సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వాసవి మెన్స్ క్లబ్ అధ్యక్షుడు అకినపల్లి శ్రవణ్, సెక్రెటరీ చిదురాల నాగరాజు, క్యాషియర్ దేవునూరి సాయితేజ, ఆర్.సి శైలజ, క్యాస కమల్, సుజిత్, భూపతి రాజేష్, గంగిశెట్టి ప్రభాకర్, తణుకు రవి, నూక శ్రీనివాస్, శశాంక్, కళ్యాణి, చిదురాల అర్పిత తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి వద్దు.. ఆరోగ్యం ముద్దు! పట్టణంలో విస్తృతంగా సామాజిక కార్యకర్త వేణుగోపాల్ ప్రచారం











**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది ఆగస్ట్ 08 :** గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు అంటూ హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ శుక్రవారం పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గంజాయి వద్దు ఆరోగ్యం వద్దు ఆ అనే బోర్డును తన మెడలో వేసుకుని సబ్ రిజిస్టర్ ఆఫీసు ఎస్సార్ ఆసుపత్రి ఏరియా, భరత్ పంప్ ఏరియా, సిరసపల్లి క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డు గ్రహీత నలుబాల వేణుగోపాల్ మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి ఇతర నిషేధిత మత్తు పదార్థాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని కోరారు. డ్రగ్స్, గంజాయి ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రంలోకి రాకుండా సమూలంగా అరికట్టాలన్నారు. డ్రగ్స్, నిషేధిత మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, అందుకు అనుగుణంగా ఇటీవల ఉక్కు పాదం మోపుతోందని గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడే వైద్య విద్యను అభ్యసిస్తున్న మెడికోలు గంజాయి మత్తులో తూలుతూ గంజాయినీ సేవించడం ఎంతో బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్రమక్రమంగా గంజాయి వినియోగం ఇటీవల పెరుగుతున్నట్లు మీడియా ద్వారా తెలుస్తుందని ఇప్పటికైనా పోలీస్ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని వేణుగోపాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి రమేష్, మడుగు రమేష్, కారంకంటి రవీందర్, ఆదిమూలము అజయ్, కొల్లూరి ఆనంద్, పరకాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ జిల్లాకు నవోదయ విద్యా కేంద్రం మంజూరు

**తెలంగాణ సేన న్యూస్ ఆగస్టు 8 మహబూబ్నగర్ :** జిల్లాకు నవోదయ విద్యా కేంద్రం మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం శుక్రవారం అధికంగా ఉత్తర్వులు జారీ చేసింది. 2025బి26 విద్య సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించే విధంగా సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన పర్మనెంట్ బిల్డింగ్ ను జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం బాలనగర్ మండల పెద్దయపల్లి గ్రామం 40.42 సర్వే నెంబర్లు ఉన్నాయి 20 ఎకరాల స్థలాన్ని నవోదయ పాఠశాలను నిర్మించేందుకు అనుకూలమైనదిగా నిర్ణయించారు తత్కాలికు తరగతులు నిర్వహించేందుకు మహబూబ్నగర్ జిల్లా కేంద్రం బండమీద పల్లి సమీపంలో ఓల్డ్ డి ఆర్ డి. ఓం కార్యాలయం దుర్గాబాయి శిశు వికాస కేంద్రాన్ని ఎంపిక చేశారు జిల్లాకు నవోదయ పాఠశాల మంజూరు చేయించడానికి తమ నియోజకవర్గం బాలనగర్ మండల పెద్దయ్య పల్లి గ్రామంలో శాశ్వత భవనం నిర్మాణానికి అనుమతులు తెంపించినానికి అన్ని విధాలుగా సహకరించిన మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ గారికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వాసవి మాత ఆలయంలో శ్రావణ మాసం ప్రత్యేక పూజలు

**గజ్వేల్ లో ఆలయాలకు శ్రావణ మాసం శోభ**

**వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విశేష పూజలు**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ రామాలయంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్,వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వడి బయ్యం, చీర సారే తో విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం డైరెక్టర్ ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు, జగ్గయ్యగారి శేఖర్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాల అనిత మాట్లాడుతూ అందరికి వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి కరుణ కటాక్షాలతో అందరూ బాగుండాలని శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు నిర్వహించడం జరిగిందని,ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ పి ఆర్ ఓ జగ్గయ్యగారి లత, గట్టు కృష్ణవేణి,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్, గంగిశెట్టి ఉమేష్,సిరిపురం సత్యనారాయణ,రమేష్, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**కొత్తగూడ తెలంగాణ సేన :** నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొత్తగూడ ఇ రాజ్ కుమార్ ఇటీవల బదిలీపై వచ్చి కొత్తగూడ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వారిని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులు వారికి పూల బొకేలు అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి.మాజీ ఎంపీపీ %ు% జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బానోత్ విజయ రూప్సింగ్.జిల్లా సీనియర్ నాయకులు లావణ్య వెంకన్న.మాజీ వైస్ ఎంపీపీ కొత్తగూడ కాడబోయిన జంపయ్య.ఆదర్శ రైతు మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య.స్థానిక మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్.కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బోడ ఈరియా నాయక్.కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్ర జనార్దన్ రెడ్డి. కొత్తగూడ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కాయితోజు ఉపేంద్ర చారి.వెలుదండి వేణు, దేశీయ నాయక్, రాజు నాయక్, బాలరాజు వేయికండ్ల జితేందర్. రాజు, బిక్షపతి , రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**ప్రజాసేవకుడు కొప్పుల మధు**



మిడ్జిల్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన విభూతి రంగమ్మ అనారోగ్యముతో మరని%శీ%చడం జరిగింది. ఆమె అనారోగ్య పరిస్థితిని ఆరోగ్యశాఖ మంత్రివర్యులకు మరియు ఎంపీ డాక్టర్ మల్లు రవి గారికి తెలియజేయగ స్పంధి%శీ%చి వెంటనే హైదరాబాద్ %వీబీజీ% హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి రంగమ్మకు మెరుగైన వైద్యం చేయాలనీ సూచించారు. విషమించిన అనారోగ్యంతో పోరాడి రంగమ్మ తుదిశ్వాసవిడిచారు ఆమె మరణం ఎంతో బాధను కలుగజేస్తుందని గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పరచి మెరుగుపరచి గ్రామాలలోని ప్రజలకు అనారోగ్యం విషమించకుండా పేద ప్రజల ప్రాణాలు కోల్పోకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సంజీవనిలా ఉపయోగపడుతాయాని నియోజకవర్గం శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి గారు గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రలకై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. శోకసముద్రములో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా సేవకుడు కొప్పుల మధు భర్త శంకరయ్యా గారికి (5000/-) ఐదువేల రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సీల్వర్ లింగం గౌడ్, చెన్నయ్యా, పోషయ్యా, ఆంజనేయులు, రాములు, అంజమ్మ, చెంద్రకళ తదితరులు వున్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ వేణు**




**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన ఆగష్టు 8 :** మహబూబాబాద్ టౌన్ లోని ఇందిరానగర్ కాలనీ గ్రామ పంచాయతీ నందు జన సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ వేణు మాట్లాడుతూ బ్యాంకులకు ప్రజలు అనుసంధానమై ఉండాలంటూ,ప్రతి ఒక్కరూ పొదుపు చేస్తూ, ప్రధాన మంత్రి సురక్ష,జీవన జ్యోతి భీమా యోజన, అటల్ పింఛన్ యోజన,పిల్లలకు సుకన్య సమృద్ధి యోజన లాంటి సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఐ ఓ బి బ్యాంక్ మిత్ర తిరుమల చారి గారు, గ్రామ మాజీ సర్పంచ్ మల్సూర్ గారు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్





**తెలంగాణ సేన న్యూస్ /దుబ్బాక :** నియోజకవర్గం అక్బర్పేట్ భూంపల్లి మండలం మోతే గ్రామానికి చెందిన ఇరుకుల రాజిరెడ్డి - రామల కుమార్తె నవీన మరియు దేవి రెడ్డి ల వివాహ మహోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వేడుకలో సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, యాదవ్ రెడ్డి,రఘుపతి రెడ్డి,నరేంద్ర రెడ్డి,ఖాజీపూర్ తిరుపతి రెడ్డి,శరవణ రెడ్డి,నరేష్ రెడ్డి,మహేందర్ గౌడ్,పరశురామ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి బ్రిడ్జి కూలిపోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న**



**ములుగు తెలంగాణ సేన :** కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, పనులలో నాణ్యతా లోపం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడమే మల్లంపల్లి దగ్గరలోని కెనాల్ పై పాత బ్రిడ్జి కూలిపోవడానికి ప్రధాన కారణం" అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు. 163 జాతీయ రహదారిపై మల్లంపల్లి సమీపంలోని కెనాల్పై ఉన్న పాత బ్రిడ్జి గురువారం సాయంత్రం వేళలో కూలిపోయింది. పక్కనే నూతన బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం జరిగిన లోతైన తవ్వకాల కారణంగా పాత బ్రిడ్జి బలహీనపడి కూలినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. బ్రిడ్జి కూలిపోవడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల కోసం కిలోమీటర్ల మేర అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. ఈ ఘటనపై సంబంధిత శాఖలు తక్షణమే దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 09 - 08 - 2025

# దవడ మీద ఓటి సరుస్తామా లేదా? పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలు



పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్

ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. ఆ పదిమందిఎమ్మెల్యేలువిచిత్రం గామాట్లాడుతున్నారని విమర్శించారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చురకలంటించారు. ఆ పది మంది ఎమ్మెల్యేలువిచిత్రంగామాట్లాడుతున్నారనివిమర్శించారు.తెలంగాణ భవన్‌లోపరిగినియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెల్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎంక్వైరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటున్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

# రెండేండ్ల కాంగ్రెస్ పాలన ప్రజలను కష్టాల పాలు చేసింది



హరీశ్ రావు రెండేండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను కష్టాల పాలు చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రెండేండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను కష్టాల పాలు చేసిరని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, కొత్తప్రభాకర్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతుల, విద్యార్థుల, నిరుద్యోగులను కష్టాల పాలు చేసిందని అలాగే అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు తప్ప ఏమి చేయలేదని మండిపడ్డారు. నాడు కేసీఆర్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 24 గంటల ఉచిత విద్యుత్ అందించాడని, హామీ ఇవ్వకున్న కళ్యాణలక్ష్మి అందించాడ గుర్తు చేశారు200 పెన్షన్‌ను రూ.1000 చేశాడని, సీలింగ్ ఎత్తేసి నాలుగు కిలోల బియ్యాన్ని ఆరు కిలోలకు పెంచాడని, చెరువులను పునరుద్ధరించాడని, పెండింగ్ ప్రాజెక్టలను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి లక్షలాది ఎకరాలకు నీరు అందించాడన్నారు. అనేక చెక్‌డ్యామ్‌లు నిర్మించాడని అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఏమి చేసిందని ప్రశ్నించారు. పంట కాలువలు తవ్వడానికి ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన కాంగ్రెస్ ప్రభుత్వం పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్‌ల పేరిట కాలయాపన, అక్రమ కేసులు, మీడియాలో లీకులతో కాలం వెల్లబుచ్చారని మండిపడ్డారు.

**గురువుకు గురుదక్షణ చెల్లించడానికే తండ్లాట**

కేసీఆర్ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హల్దీ వాగుపై 8 చెక్‌డ్యామ్‌లు, మంజీరాపై 8 చెక్‌డ్యామ్‌లు కట్టినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌దండగాఅనిఅంటు న్నాడని.. హల్దీ,మంజీరా పరివాహక ప్రాంత మండలాల రైతులను అడుగుతే కాళేశ్వరంతో ఎంత మేలు జరిగిందో చెప్తారని అన్నారుగురువు గారికి గురుదక్షణ చెల్లించడానికి బనకచర్లకు గోదావరి నీళ్లను జారగోడుతున్నాడని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ హయాంలో కట్టిన ఫ్లై ఓవర్‌లకు రేవంత్‌రెడ్డి రిబ్బన్ కట్టింగులు చేస్తున్నాడే తప్ప, కొత్తగా చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారుమధ్యాహ్న భోజన కార్మికులు హైదరాబాద్‌లో 9 నెలల బిల్లులు రాక ధర్నా చేస్తే వారిని అక్రమంగా అరెస్ట్ చేయించారని మండిపడ్డారు. ఊరికే కేసీఆర్‌ని తిట్టడం తప్ప నువ్వు ఏం పనిచేస్తున్నావని మీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తిట్టడం జరిగిందని ఇకనైన బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఓ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, జడ్పీ కో-ఆప్షన్ మాజీ మెంబర్ మన్సూర్, మాజీ ఎంపీపీ వెంకటనర్సింగరావు, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణలో మూడురోజులు భారీ వర్షాలు..



ఎ ల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ తెలంగాణలో రాగల

మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖహెచ్చ రించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.గురువారం నల్గొండ, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది తెలంగాణలో రాగల మూడురోజు భారీ వర్షాలుకురిసేఅవ కాశాలున్నాయనివాతా వరణశాఖహెచ్చ రిం చింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం నల్గొండ, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది.పలుచోట్ల తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది.శుక్రవారం నల్గొం డ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్,వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది.శనివారం నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణవ్యాప్తంగా వెనిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, హన్మకొండ, వరంగల్, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, సంగారెడ్డి, భువనగిరిలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ పేర్కొంది. అత్యధికంగా కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 7.2 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయ్యింది.

# రెండు ట్రాలీల మధ్య నలిగిన బొలెరో వాహనం.. తర్వాత ఏం జరిగిందంటే?

రోడ్డుపై వెళ్తున్న బొలెరో వాహనం రెండు ట్రాలీల మధ్య నలిగిపోయింది. అయితే అదృష్టవశాత్తు అందులో ప్రయాణించిన వ్యక్తి, డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.లక్నో: రోడ్డుపై వెళ్తున్న బొలెరో వాహనం రెండు ట్రాలీల మధ్య నలిగిపోయింది. అయితే అదృష్టవశాత్తు అందులో ప్రయాణించిన వ్యక్తి, డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఆగస్ట్ 4న సాయంత్రం వేళ కర్మౌరా ప్రాంతానికి చెందిన రితేష్ సింగ్ తన డ్రైవర్ దీన్‌బంధుతో కలిసి మహీంద్రా బొలెరోలో గోరఖ్‌పూర్ నుంచి ఇంటికి వెళ్తున్నాడు.కాగా, రోడ్డుపై రెండు ట్రాలీ వాహనాలు వెళ్తున్నాయి. వాటి మధ్యలో బొలెరో ఉన్నది. ఒకచోట ముందు వెళ్తున్న ట్రాలీ వాహనం ఆగింది. దీంతో వెనుక ఉన్న బొలెరో వాహనం డ్రైవర్ కూడా బ్రేక్ వేశాడు. అయితే దాని వెనుక ఉన్న మరో ట్రాలీ డ్రైవర్ బ్రేక్ వేయలేదు. దీంతో ఆ భారీ వాహనం బొలెరోపైకి దూసుకెళ్లింది. ఈ నేపథ్యంలో రెండు ట్రాలీల మధ్య బొలెరో వాహనం నలిగి ధ్వంసమైంది. ఆ తర్వాత ముందున్న ట్రాలీ వాహనం అక్కడి నుంచి వెళ్లిపోయింది. అయితే బొలెరోలో ఉన్న రితేష్ సింగ్, అతడి డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డారు. వాహనంలోచిక్కుకున్న వారిద్దరిని స్థానికులుబయటకు తీశారు. మరోవైపుఈప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అక్కడి నుంచి పారిపోయిన ఒక ట్రాలీని గుర్తించి డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. మరో ట్రాలీ వాహనం కోసం వెతుకుతున్నారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది



# రెండేండ్ల కాంగ్రెస్ పాలన ప్రజలను కష్టాల పాలు చేసింది



హరీశ్ రావు రెండేండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను కష్టాల పాలు చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రెండేండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను కష్టాల పాలు చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, కొత్తప్రభాకర్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతుల,విద్యార్థుల,నిరు ద్యోగులను కష్టాల పాలు చేసిందని అలాగే అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు తప్ప ఏమి చేయలేదని మండిపడ్డారు. నాడు కేసీఆర్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 24 గ.ంటల ఉచిత విధ్యుత్ అందించాడని, హామీ ఇవ్వకున్న కళ్యాణలక్ష్మి అందించాడ గుర్తు చేశారు.200 పెన్షన్‌ను రూ.1000 చేశాడని, సీలింగ్ ఎత్తేసి నాలుగు కిలోల బియ్యాన్ని ఆరు కిలోలకు పెంచాడని, చెరువులను పునరుద్ధరించాడని, పెండింగ్ ప్రాజెక్టలను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి లక్షలాది ఎకరాలకు నీరు అందించాడన్నారు. అనేక చెక్‌డ్యామ్‌లు నిర్మించాడని అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఏమి చేసిందని ప్రశ్నించారు. పంట కాలువలు తవ్వడానికి ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన కాంగ్రెస్ ప్రభుత్వం పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్‌ల పేరిట కాలయాపన, అక్రమ కేసులు, మీడియాలో లీకులతో కాలం వెల్లబుచ్చారని మండిపడ్డారు.గురువుకు గురుదక్షణ చెల్లించడానికే తండ్లాటకేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హల్దీ వాగుపై 8 చెక్‌డ్యామ్‌లు, మంజీరాపై 8 చెక్‌డ్యామ్‌లు కట్టినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్ దండగా అని అంటున్నాడని..హల్దీ, మంజీరా పరివాహక ప్రాంత మండలాల రైతులను అడుగుతే కాళేశ్వరంతో ఎంత మేలు జరిగిందో చెప్తారని అన్నారు.గురువు గారికి గురుదక్షణ చెల్లించడానికి బనకచర్లకు గోదావరి నీళ్లను జారగోడుతున్నాడని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ హయాంలో కట్టిన ఫ్లై ఓవర్‌లకు రేవంత్‌రెడ్డి రిబ్బన్ కట్టింగులు చేస్తున్నాడే తప్ప, కొత్తగా చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు.మధ్యాహ్న భోజన కార్మికులు హైదరాబాద్‌లో 9 నెలల బిల్లులు రాక ధర్నా చేస్తే వారిని అక్రమంగా అరెస్ట్ చేయించారని మండిపడ్డారు. ఊరికే కేసీఆర్‌ని తిట్టడం తప్ప నువ్వు ఏం పనిచేస్తున్నావని మీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తిట్టడం జరిగిందని ఇకనైన బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఓ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, జడ్పీ కో-ఆప్షన్ మాజీ మెంబర్ మన్సూర్, మాజీ ఎంపీపీ వెంకటనర్సింగరావు, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి.. నలుగురికి తీవ్ర గాయాలు



ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ) రాష్ట్రం విశాఖపట్నం నగరంలోని ఫిషింగ్ హార్బం : ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండం పేలిన ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంనగరంలోని ఫిషింగ్ హార్బర్ (%ఖీఅంష్త్రఱఅస్త్ర ఝతీఎవతీ%) ఏరియాలో గురువారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది.ఫిషింగ్ హార్బర్ ఏరియాలోని హిమాలయ బార్ దగ్గర గురువారం సాయంత్రం ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# ఎంత పాపం చేశావ్ రేవంత్ రెడ్డి : పోస్టాఫీసుల వద్ద మహిళల సిగపట్లపై కేటీఆర్



మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే.. పోస్టాఫీస్‌లో ఖాతా మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే.. పోస్టాఫీస్‌లో ఖాతా ఉంటేనే రూ.2500 జమ చేస్తారనే ఓ వార్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది. దీంతో ఆడబిడ్డలు ఆయా జిల్లాల్లోని పోస్టాఫీసుల వద్ద బారులు తీరుతున్నారు. అంతేకాదు జుట్లు పట్టి కొట్టుకుంటున్నారు. గత రెండు వారాల నుంచి ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో ఏదో ఒక చోట చూస్తూనే ఉన్నాం. ఈ ఘటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.ఎంత పాపం చేశావ్ రేవంత్ అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డల మధ్య కొట్లాట పెట్టావు. ఇప్పుడు.. మహాలక్ష్మి పేరిట మభ్యపెట్టి అక్కచెల్లెళ్ళు జుట్లు పట్టుకుని కొట్టుకునేలా చేస్తావా..? ఇంతకన్నా దుర్మార్గం మరొకటి ఉంటాదా..? అని కేటీఆర్ ధ్వజమెత్తారు.కోటిమందిని కోటీశ్వరులను చేయడం దేవుడెరుగు కనీసం గ్యారెంటీ కార్డులో పెట్టిన రూ. 2500 మహాలక్ష్మిని హామీని ఇప్పటికైనా నెరవేర్చు. లేకపోతే నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసులో మహాలక్ష్మి పథకం కోసం మొదలైన ఇలాంటి ఘర్షణలు పల్లెపల్లెకు పాకే ప్రమాదం పొంచి ఉంది. తస్మాత్ జాగ్రత్త..!! అని రేవంత్‌ను కేటీఆర్ హెచ్చరించారు

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోండి.. డీజీపీకి ఎన్‌హెచ్‌ఆర్సీ ఆదేశాలు



గాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీకి జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీకి జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. గత నెల ఒక పబ్లిక్ మీటింగ్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జాగృతి నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది కారుపోతుల రేవంత్ ఫిర్యాదు చేయడం జరిగింది.రేవంత్ ఫిర్యాదుపై విచారణ చేపట్టిన కమిషన్.. మహిళా ఎమ్మెల్సీపై అనాలోచితంగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఎన్‌హెచ్‌ఆర్సీ ఆదేశాలు జారీ చేసింది. నాలుగు వారాల్లో నివేదికను సమర్పించాలని డీజీపీకి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.

# నిజామాబాద్‌లో భారీ వర్షం.. రోడ్లు జలమయం నిజామాబాద్



నగరంలో తెల్లవారుజాము నుంచి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద వరద నీటితో పూర్తిగా మూసుకుపోయింది. నిజామాబాద్: నిజామాబాద్‌నగరంలో తెల్లవారుజాము నుంచి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద వరద నీటితో పూర్తిగా మూసుకుపోయింది. వాహనాల రాకపోకలకు అవకాశం లేకపోవడంతో వాహనదారులు ఇతర మార్గాలను ఎంచుకున్నారు. పోలీసులు, నగరపాలక సంస్థ సిబ్బంది ఎవరు అందుబాటులో లేకపోవడంతో స్థానికులే రోడ్డుకు అడ్డంగా భారీకేడ్లు పెట్టి వాహనదారులను అప్రమత్తం చేశారు. సుమారు 10 అడుగుల మేర వరద నీరు చేరడంతో ఈ మార్గాన్ని మూసేశారు. ప్రజలు ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలను కొనసాగిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాతోపాటు కామారెడ్డి జిల్లాలోనూ భారీ వర్షం కురుస్తోంది. సాగునీటి కొరతతో ఇబ్బంది పడ్డ రైతులకు ఈ భారీ వానలు కాసింత ఉపశమనం కలిగించాయి

## ఈ ఐదువ్యాధులతో కంటిచూపును కోల్పోయే ప్రమాదం..! చిన్న సమస్య అయినా నిర్లక్ష్యం వద్దు..!



జ్ఞానేంద్రియాలలో ప్రధానమైనవి కళ్ళు. అందుకే సర్వేంద్రియానం నయనం ప్రధానం అనేది. కళ్ళు హావభావాలను సైతం విడమరచి చెబుతాయి. మన సౌందర్యానికి ప్రముఖ పాత్ర వహించేవి అద్భుతాలని.. అందాలని చూపించగలేవి కళ్ళు మాత్రమే. ఈ కళ్ళతోనే యావత్ ప్రపంచం అందాలను చూస్తున్నాం. ఖీఅజవ జుఎవ ఐఱఅంఘుంవం ఎ శరీరంలోని జ్ఞానేంద్రియాలలో ప్రధానమైనవి కళ్ళు. అందుకే సర్వేంద్రియానం నయనం ప్రధానం అనేది. కళ్ళు హావభావాలను సైతం విడమరచి చెబుతాయి. మన సౌందర్యానికి ప్రముఖ పాత్ర వహించేవి అద్భుతాలని.. అందాలని చూపించగలేవి కళ్ళు మాత్రమే. ఈ కళ్ళతోనే యావత్ ప్రపంచం అందాలను చూస్తున్నాం. చూపు ఎంతో విలువైందని.. దాన్ని కాపాడుకోవాలని ఎప్పటి నుంచి మన ఇంట్లోని పెద్దల నుంచి వైద్య నిపుణుల వరకు చెబుతూ వస్తున్నారు. ప్రస్తుత కాలంలో స్క్రీన్ సమయం విపరీతంగా పెరిగింది. అలాగే, జీవనశైలిలో మార్పుల కారణంగా చాలామంది దృష్టి లోపాల బారినపడుతున్నారు. 2022లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రచురించి ఓ నివేదిక ప్రకారం.. భారత్‌లో దాదాపు 4.95 మిలియన్ల మంది అంధులు, 7కోట్లకుపైగా దృష్టి లోపంతో బాధపడుతున్న వారున్నారు. వీరిలో 0.24 మిలియన్ల అంధ మంది పిల్లలు ఉన్నారు. చాలామంది పుట్టుకతో వచ్చే అంధత్వానికి గురవుతున్నప్పటికీ.. చాలామంది తమ ఆరోగ్య సమస్యలను పట్టించుకోకపోవడంతో సమస్యల గురించి దృష్టి సారించక సమస్యల బారినపడుతున్నారు. ఇందులో ఐదు కంటి సమస్యల

## ఉద్యోగులకు టీసీఎస్ తీపి కబురు.. 80 శాతం ఉద్యోగుల వేతనాలు పెంపు




పెద్ద ఎత్తున ఉద్యోగులకు ( లేఆఫ్స్ ప్రకటించి షాకిచ్చిన భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇప్పుడు తీపి కబురు చెప్పింది. ఎద్ద ఎత్తున ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించి షాకిచ్చిన భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెఇప్పుడు తీపి కబురు చెప్పింది. దాదాపు 80 శాతం ఉద్యోగుల వేతనాలను పెంచుతున్నట్లు) తెలిపింది. టీసీఎస్ తాజా నిర్ణయంతో జూనియర్, మధ్య స్థాయి (సీ3ఏ గ్రేడ్ వరకు) ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. సెప్టెంబర్ 1 నుంచి వేతన పెంపులను అమలు చేయనున్నట్లు ఉద్యోగులకు పంపిన ఈ మెయిల్‌లో టీసీఎస్ సీహెచ్‌ఆర్‌వో మిలింద్ లక్కడ్ తెలిపారు.కాగా, ఇటీవలే టీసీఎస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. లేఆఫ్స్ ప్రకటన వేళ కంపెనీ జీతాల పెంపు నిర్ణయం ఉద్యోగులకు ఊరటనిచ్చే అంశమనే చెప్పాలి.

## గోరు చిక్కుడు కాయలను తరచూ తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?



మార్కెట్‌లో మనకు రకరకాల కూరగాయలు అందుబాటులో ఉంటాయి. ఈ క్రమంలోనే ఎవరి స్థోమత, అభిరుచికి తగినట్లు వారు ఆయా కూరగాయలను కొని తెచ్చి రోజూ వండుకుని తింటుంటారు. అయితే టమాటా వంటి కూరగాయలను మనం ఎక్కువగా తింటాం. లోనే ఎవరి స్థోమత, అభిరుచికి తగినట్లు వారు ఆయా కూరగాయలను కొని తెచ్చి రోజూ వండుకుని తింటుంటారు. అయితే టమాటా వంటి కూరగాయలను మనం ఎక్కువగా తింటాం. కానీ కొన్ని రకాల కూరగాయలను మాత్రం చాలా మంది మరిచిపోతుంటారు. వాస్తవానికి అలాంటి కూరగాయలు మనకు ఆరోగ్య పరంగా ఎంతగానో మేలు చేస్తాయి. అలాంటి కూరగాయల్లో గోరు చిక్కుడు కూడా ఒకటి. గోరు చిక్కుడు కాయలు మనకు సంవత్సరం పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ కాయలతో వేపుడు చేసి తింటే రుచి అదిరిపోతుంది. కొందరు వీటితో కూర చేసుకుని కూడా తింటారు. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం గోరు చిక్కుడు కాయలు మనకు ఎంతో మేలు చేస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..గోరు చిక్కుడు కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫైబర్ వల్ల పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ కాయలు జీర్ణ వ్యవ్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గోరు చిక్కుడు కాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ కాయలను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. పైగా ఈ కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది షుగర్ తగ్గేందుకు సహాయం చేస్తుంది. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఈ కాయలు ఎంతో మేలు చేస్తాయి. వీటి వల్ల షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

## రోజూ మీరు తాగే టీ, కాఫీలకు బదులుగా దీన్ని తాగండి.. ఎంతో మేలు జరుగుతుంది..!



రోజూ ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి రాత్రి వరకు కొందరు అదే పనిగా టీ, కాఫీలను తాగుతుంటారు. కొందరు టీ ప్రియులు ఉంటే, కొందరు కాఫీ ప్రియులు ఉంటారు. రోజూ ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి రాత్రి వరకు కొందరు అదే పనిగా టీ, కాఫీలను తాగుతుంటారు. కొందరు టీ ప్రియులు ఉంటే, కొందరు కాఫీ ప్రియులు ఉంటారు. అయితే రోజుకు అన్ని సార్లు కాఫీ లేదా టీ లను తాగడం అంత మంచిది కమానేయాల్సిన పనిలేదు. ముఖ్యంగా కాఫీ ప్రియులు కాఫీని మరో రకంగా తయారు చేసి తీసుకుంటే ఎన్నో లాభాలు కలుగుతాయి. కాఫీ ఆరోగ్యకరంగా మారాలంటే దాన్ని లెమన్ కాఫీగా తయారు చేసి తీసుకోవాల్సి ఉంటుంది. మీకు బ్లాక్ కాఫీ తయారు చేయడం వస్తే చాలు. అందులోనే కాస్త నిమ్మరసం పిండితే అదే లెమన్ కాఫీ అవుతుంది. దీన్ని తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు

# ఈ గింజల గురించి మీకు తెలుసా..? రోజూ తింటే అనేక లాభాలను అందిస్తాయి..!



ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంగా ఉండాలని చెప్పి ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకుంటున్నారు. పోషకాలు కలిగిన ఆహారాలను తింటున్నారు. ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంగా ఉండాలని చెప్పి ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకుంటున్నారు. పోషకాలు కలిగిన ఆహారాలను తింటున్నారు. అయితే వాస్తవానికి మనం తింటున్న పోషకాహారాలు కొన్నే. ఇంకా మనకు తెలియని ఎన్నో పోషకాహారాలు ఉన్నాయి. వాటిల్లో తోటకూర గింజలు కూడా ఒకటి. వీటినే అమరాంథ్ గింజలు లేదా రాజ్ గిరా విత్తనాలు అని కూడా పిలుస్తారు. ఈ గింజల గురించి చాలా మందికి తెలియదు. కానీ ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. తరచూ ఈ గింజలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మధ్య, దక్షిణ అమెరికాలలో కొన్ని వందల సంవత్సరాల నుంచి ఈ గింజలను ఆహారంలో భాగంగా ఉపయోగిస్తున్నారు. ఇవి మన ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. అనేక పోషకాలను అందిస్తాయి. పలు వ్యాధులు నయం అయ్యేలా చేస్తాయి. ఈ గింజలను రోజూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**నాన్ వెజ్ తినలేకపోతే..**

తోటకూర గింజలను తరచూ తినడం వల్ల వృక్ష సంబంధమైన ప్రోటీన్లు లభిస్తాయి. నాన్ వెజ్ తినలేని వారు ఈ గింజలను తింటే ప్రోటీన్లను పొందవచ్చు. ఈ గింజల్లో అనేక రకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. లైసీన్ అనే అమైనో యాసిడ్ ఈ గింజల్లో అధికంగా ఉంటుంది. ఇది కండరాలకు శక్తిని అందిస్తుంది. కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. బద్ధకం పోతుంది. శాకాహారులకు కావల్సిన ప్రోటీన్లను ఈ గింజల ద్వారా పొందవచ్చు. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ గింజలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక తోటకూర గింజలను రోజూ తింటుంటే బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు.

**మెదడు పనితీరుకు..**

ఈ గింజల్లో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తుంది. దీంతో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. చురుగ్గా ఆలోచిస్తారు. అలాగే శరీర మెటబాలిజం కూడా మెరుగు పడుతుంది. ఈ గింజల్లో ఉండే మెగ్నిషియం శరీరంలో నాడుల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు ఈ గింజలను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. తోటకూర గింజల్లో ఫాస్ఫరస్ సైతం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ గింజల్లో అధికంగా ఉండే ఐరన్ ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

**ఎముకల దృఢత్వానికి..**

తోటకూర గింజల్లో అధికంగా ఉండే క్యాల్షియం ఎముకలను దృఢంగా మారుస్తుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ గింజలను రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. గ్లూటెన్ అలర్జీ ఉన్నవారు కూడా ఈ గింజలను తినవచ్చు. దీంతో ఎలాంటి అలర్జీలు రావు. ఈ గింజల్లో ఫినోలిక్ సమ్మేళనాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి అడ్డుకోవచ్చు. ఈ గింజలను తింటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా తోటకూర గింజలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# రోజూ పచ్చి కొబ్బరిని తింటే ఎన్నో లాభాలు.. తెలిస్తే వెంటనే తినడం ప్రారంభిస్తారు..

పచ్చి కొబ్బరిని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీంతో ఉదయం టిఫిన్‌లోకి చట్నీ చేస్తారు. కూరల్లోనూ పచ్చి కొబ్బరి వేస్తారు. దీంతో వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం పచ్చి కొబ్బరిలో అనేక పోషకాలు ఉంటాయి. పచ్చి కొబ్బరిని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీంతో ఉదయం టిఫిన్‌లోకి చట్నీ చేస్తారు. కూరల్లోనూ పచ్చి కొబ్బరి వేస్తారు. దీంతో వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం పచ్చి కొబ్బరిలో అనేక పోషకాలు ఉంటాయి. పచ్చి కొబ్బరిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు పచ్చి కొబ్బరిలో ఉంటాయి. పచ్చి కొబ్బరిని తింటే పలు వ్యాధులు నయం కూడా అవుతాయని అంటున్నారు. పచ్చి కొబ్బరిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో మాంగనీస్, కాపర్, సెలీనియం, ఐరన్ వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి.



**ఎముకల ఆరోగ్యానికి..**

పచ్చి కొబ్బరిలో ఉండే మాంగనీస్ ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. మనం తినే ఆహారాల్లో ఉండే పిండి పదార్థాలు, ప్రోటీన్లను జీర్ణం చేయడంలో శరీరానికి సహాయం చేస్తుంది. పచ్చి కొబ్బరిలో మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్స్ ఉంటాయి. వీటిని లివర్ నేరుగా గ్రహిస్తుంది. దీంతో శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శారీరక శ్రమ చేసే వారికి, వ్యాయామం చేసేవారికి శక్తి వెంటనే లభిస్తుంది. కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతారు. మళ్లీ ఉత్సాహంగా పని చేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ఈ కొబ్బరిని తింటే మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్ పేగుల్లో మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పచ్చి కొబ్బరిలో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. ఇది మన శరీరంలో మోనో లారిన్ అనే సమ్మేళనంగా మారుతుంది. మోనో లారిన్ యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.

**బరువు తగ్గేందుకు..**

అధిక బరువును తగ్గించుకోవాలని చూస్తున్న వారు పచ్చి కొబ్బరిని ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. ఈ కొబ్బరిలో ఉండే ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పచ్చి కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు థర్మో జెనెసిస్ అనే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చయి కొవ్వు కరుగుతుంది. ఫలితంగా బరువు తగ్గుతారు. కనుక బరువు తగ్గాలని చూస్తున్న వారు పచ్చి కొబ్బరిని ఆహారంలో భాగం చేసుకోవాలి. దీన్ని తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. కాంతివంతంగా కనిపిస్తాయి. ఇలా పచ్చి కొబ్బరిని రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు

## ఆల్ఫాలీట్' హెల్త్ సప్లిమెంట్స్ లాంచ్ చేసిన సోనూసూద్



భారతదేశంలో అత్యంత పారదర్శకమైన, ల్యాబ్-పరీక్షించిన, అమెరికా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన హెల్త్ సప్లిమెంట్లను అందించాలనే లక్ష్యంతో 'ఆల్ఫాలీట్' బ్రాండ్ మార్కెట్లోకి అడుగుపెట్టింది హైదరాబాద్: భారతదేశంలో అత్యంత పారదర్శకమైన, ల్యాబ్-పరీక్షించిన, అమెరికా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన హెల్త్ సప్లిమెంట్లను అందించాలనే లక్ష్యంతో 'ఆల్ఫాలీట్' బ్రాండ్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. నగరంలోని ట్రైడెంట్ హోటల్‌లో జరిగిన ఈ గ్రాండ్ లాంచ్ వేడుకలో 'ఇండియన్ రియల్ హీరో' సోనూ సూద్ ముఖ్య అతిథిగా పాల్గొని 'ఆల్ఫాలీట్' బ్రాండ్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి సోనూసూద్‌తో పాటు మిస్ ఇండియా మానస హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. '%ూబ్ప్రవత్‌అ౬ నినాదంతో ప్రజల ముందుకు వచ్చిన ఆల్ఫాలీట్, ఆరోగ్యాన్ని ప్రోత్సహించే అత్యుత్తమ సప్లిమెంట్లను అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా సోనూసూద్ మాట్లాడుతూ 'ఆల్ఫాలీట్ వంటి ఒక అద్భుతమైన బ్రాండ్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా ఫౌండర్లు సురేష్ శుక్లా, శ్రవణ్ ఘంటలకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ రోజుల్లో యువత ఫిట్‌నెస్‌పై ఎంతో శ్రద్ధ చూపుతోంది. అయితే, మార్కెట్లో కల్తీ సప్లిమెంట్ల బెడద కూడా అదే స్థాయిలో పెరిగింది. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయం. సరైన సప్లిమెంట్స్ తీసుకోకపోతే ఆరోగ్యానికి మేలు జరగకపోగా, తీవ్రమైన హాని కలిగే ప్రమాదం ఉంది. ఇలాంటి సమయంలో పూర్తి పారదర్శకతతో ల్యాబ్-టెస్టులు చేసి, అమెరికా ప్రమాణాలతో నాణ్యమైన ఉత్పత్తులను అందించాలనే ఆల్ఫాలీట్ సంకల్పం ప్రశంసనీయం. ఫిట్‌నెస్‌లో సప్లిమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయి, కానీ సరైనవి ఎంచుకోవడం అంతకంటే ముఖ్యం. ఫిట్‌నెస్ ఔత్సాహికులు, యువత సరైన సమాచారంతో, నమ్మకమైన బ్రాండ్లను ఎంచుకోవాలి. ఆల్ఫాలీట్ ఆ నమ్మకాన్ని నిలబెడుతుందని నేను విశ్వసిస్తున్నాను. ఈ బ్రాండ్ విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అన్నారు.ంపెనీ ఫౌండ్, సీఈవో సురేశ్ శుక్లా మాట్లాడుతూ 'భారతదేశ సప్లిమెంట్ మార్కెట్‌లో విశ్వసనీయత, పారదర్శకత కొరవడింది. ఈ లోటును పూడ్చేందుకే ఆల్ఫాలీట్‌ను స్థాపించాం. అమెరికాలో ఎంబీఏ పూర్తి చేసి, ఫిట్‌నెస్, బాడీబిల్డింగ్‌పై ఉన్న మక్కువతో, భారతీయ వినియోగదారులకు 100శాతం అసలైన, క్యూఆర్-కోడ్ వెరిఫైడ్, యూఎస్ ప్రమాణాలతో కూడిన ల్యాబ్-టెస్టెడ్ సప్లిమెంట్లను అందించాలనే లక్ష్యంతో ఈ బ్రాండ్‌ను ప్రారంభించాం' అని చెప్పారు. కో ఫండర్ శ్రవణ్ ఘంట మాట్లాడుతూ.. సురేష్ శుక్లా ఆలోచన, ఆశయం నచ్చి ఈ ప్రయాణంలో భాగస్వామినయ్యానన్నారు. నాణ్యత విషయంలో రాజీలేని, సమాజ శ్రేయస్సును కాంక్షించే నమ్మకమైన బ్రాండ్‌ను నిర్మించడమే మా ధ్యేయమన్నారు. ఆల్ఫాలీట్ కేవలం వ్యాపారం మాత్రమే కాదని.. ప్రజల ఆరోగ్యానికి, సాధికారతకు పాటుపడే ఒక ఉద్యమని పేర్కొన్నారు. పూర్తిగా ల్యాబ్ పరీక్షలు నిర్వహించిన తర్వాతే తమ ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తాయని, నాణ్యతలో అమెరికా ప్రమాణాలను పాటిస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## ఆకాశమే హద్దుగా బంగారం.. చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకున్న ధర

**రూ.3,600 పెరిగిన తులం విలువ**

**రూ.1,02,620కి చేరుకున్న ధర**

బంగారం భగ..భగమండుతున్నది. దేశీయ ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రప్ మరో 25 శాతం సుంకాన్ని విధించనున్నట్లు ప్రకటించడంతో పెట్టుబడిదారుల్లో ఆందోళన తీవ్రస్థాయికి చేరుకున్నది. దీంతో తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు చుక్కలను అంటుకున్నాయి. దేశ రాజధాని నూఢిల్లీ బులియన్ మార్కెట్లో గురువారం ఒకేరోజు బంగారం ధర రూ.3,600 ఎగబాకింది. ఒకేరోజు ఇంతటి స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి పదిగ్రాముల పుత్తడి ధర చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.1,02,620కిచేరుకున్నది. ఈ విష యాన్నిఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ తాజాగా వెల్లడించింది. అంతకుముందు ఈ ధర రూ.99,020గా ఉన్నది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర అన్ని పన్నులు కలుపుకొని రూ.3,600 ఎగబాకి రూ.1,02,200గా నమోదైంది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.220 అందుకొని రూ.1,02,550 పలికింది



## ఆస్తుల్ని అమ్మేయండి జెట్ ఎయిర్‌వేస్ దివాలా ప్రక్రియకు సుప్రీం ముగింపు

ఆస్తుల్ని అమ్మేయాలంటూ సుప్రీం కోర్టు ఆదేశం




జెట్ ఎయిర్‌వేస్ దివాలా కథ కీలక మలుపు తిరిగింది. పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన ఈ ఎయిర్‌లైన్ ఆస్తుల్ని అమ్మేయాలంటూ గురువారం సుప్రీం కోర్టు ఆదేశించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ద్వారా లభిస్తున్న విశేషాధికారాలను ఉపయోగిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఈ తీర్పునిచ్చింది. ఫలితంగా ఈ కేసులో నేషనల్ కంపెనీ లా అప్పీలెట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) ఆదేశాలను పక్కనపెడుతూ జెట్ ఎయిర్‌వేస్ దివాలా ప్రక్రియకు సుప్రీం ముగింపు పలికినైట్టెంది. ఇక ఈ వ్యవహారంలో జెట్ ఎయిర్‌వేస్ అధినేత నరేష్ గోయల్ జైలుపాలైన విషయం తెలిసిందే.

**ఇదీ సంగతి..**

ఒకప్పుడు దేశీయ అతిపెద్ద ప్రైవేట్‌రంగ విమానయాన సంస్థగా వెలుగొందిన జెట్ ఎయిర్‌వేస్‌ను 2010 చివరి నుంచి ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. మితిమీరిన రుణ భారం (రూ.7,500 కోట్లు), పెరిగిన నిర్వహణ వ్యయం, ప్రత్యర్థి సంస్థల నుంచి పోటీ తీవ్రతరం నేపథ్యంలో జెట్ విమానయాన కార్యకలాపాలు 2019 ఏప్రిల్‌లో నిలిచిపోయాయి. ఉద్యోగులకు జీతాలివ్వలేక, తెచ్చిన అప్పుల్ని తిరిగి చెల్లించలేక యాజమాన్యం చేతులెత్తేసింది. ఈ క్రమంలోనే బకాయిల వసూళ్లలో భాగంగా ఎస్బీఐ నేతృత్వంలోని రుణదాతలు దివాలా ప్రక్రియ కోసం ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించారు. దీంతో జెట్‌ను టేకోవర్ చేసేందుకు బ్రిటన్‌కు చెందిన కల్రాక్ క్యాపిటల్, యూఏఈకి చెందిన మురారీ లాల్ జలాన్ కన్సార్టియం ముందుకొచ్చింది. ఈ కన్సార్టియం ప్రతిపాదించిన పునరుద్ధరణ ప్రణాళికకు 2021లో ఎన్‌సీఎల్‌టీ ఆమోదం లభించింది. దీని ప్రకారం తొలుత రూ.350 కోట్లు, ఆ తర్వాత రూ.4,783 కోట్లను కన్సార్టియం చెల్లించాలి. అయితే కన్సార్టియం విఫలమైంది. తదనంతరం ఈ వ్యవహారం ఎన్‌సీఎల్ఏటీలోకి వెళ్లగా, అక్కడ ఎలాంటి చెల్లింపులు చేయకుండానే జలాన్-కల్రాన్ కన్సార్టియంకు జెట్ ఎయిర్‌వేస్ యాజమాన్య హక్కుల బదిలీకి వీలు కల్పిస్తూ ఆదేశాలు వచ్చాయి. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిన రుణదాతలు సుప్రీం కోర్టు గడప తొక్కాయి. ఈ నేపథ్యంలోనే ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఎన్‌సీఎల్ఏటీ ఆదేశాలను తోసిపుచ్చుతూ పైవిధంగా తీర్పునిచ్చింది. ఇక జెట్‌ను దక్కించుకునే ప్రక్రియలో భాగంగా కన్సార్టియం చెల్లించిన రూ.200 కోట్లనూ జప్తు చేయాల్సిందిగా సుప్రీం ఆదేశించింది. ఇందులో బ్యాంకులు రూ.150 కోట్లను పర్ఫార్మెన్స్ బ్యాంక్ గ్యారంటీగా అందుకోవచ్చని కూడా చెప్పింది.

## ఆంధ్రా షుగర్స్ ఆస్పిరిన్ ప్లాంట్ ఓకే

ఎఫ్‌డీఏ తనిఖీల్లో పాస్

ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్‌కు చెందిన ఆస్పిరిన్ ఉత్పాదక కేంద్రం అమెరికా ఎఫ్‌డీఏ పరిశీలనలో పాసైంది. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా వెంకటరాయపురంలోగల ఆస్పిరిన్ ఔషధ తయారీ ప్లాంట్‌ను ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఇద్దరు యూఎస్‌ఎఫ్‌డీఏ అధికారులు సందర్శించి తనిఖీలు చేపట్టారు. కాగా, అన్ని నిబంధనలకు లోబడే ఈ ప్లాంట్ నడుస్తున్నట్టు సర్టిఫికెట్ ఇచ్చారని తాజాగా కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఏ రకమైన ఫామ్ 483 అబ్జర్వేషన్లు జారీ చేయలేదని స్పష్టం చేసింది. 1947లో మొదలైన ఈ సంస్థ ప్రస్తుతం చక్కెరతోపాటు ఆర్గానిక్, ఇన్‌ఆర్గానిక్ రసాయనాలు, ఎరువులు, ఆస్పిరిన్, సలిక్లిక్ యాసిడ్, పవర్ తదితర ఉత్పత్తుల్లోకి విస్తరించింది. తణుకు, కొవ్వూరు, గుంటూరు, తాడువాయి, సగ్గొండ, భీమడోలులో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లు సంస్థకున్నాయి.

## తెలుగు రాష్ట్రాలపై టెక్‌బుక్ ఫోకస్

దేశంలో అతిపెద్ద స్కూల్ ఎడ్యుటెక్ కంపెనీ లీడ్ గ్రూపు ఇటీవల టెక్‌బుక్ సేవలను ఆరంభించింది. సంప్రదాయ టెక్స్‌బుక్‌లకు ప్రత్యామ్నాయంగా ఈ టెక్‌బుక్ సేవలను ఇటీవల ప్రారంభించింది. ప్రస్తుతం టెక్‌బుక్‌తో తెలంగాణతోపాటు ఏపీల్లో 100కి పైగా స్కూళ్లకు ఈ అత్యాధునిక టెక్నాలతో చదువులకు సంబంధించిన సేవలు అందిస్తుండగా, వీటికి పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని వచ్చే మూడేండ్లలో 500 స్కూళ్లకు పెంచుకోనున్నట్లు లీడ్ గ్రూపు కో-ఫౌండర్, సీఈవో సుమీత్ మెహతా తెలిపారు. విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్ట్‌లపై మరింత పట్టు సాధించడానికి ఈ నూతన టెక్నాలజీ సేవలు ఎంతో ఉపయోగపడుతాయని, ప్రస్తుతం సీబీఎస్ఈ బోధిస్తున్న స్కూళ్లకు మాత్రమే ఈ టెక్నాలజీ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థలో 1,200 మంది సిబ్బంది ఉన్నారని, వచ్చే మూడేండ్లలో వీరి సంఖ్యను రెండింతలు పెంచుకోనున్నట్లు ప్రకటించారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వడ్డీరేట్ల పెంపు

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రుణ గ్రహీతలకు షాకిచ్చింది. ఎంపిక చేసిన రుణాలపై మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని 5 బేసిస్ పాయింట్లు పెంచింది. ఏడాది కాలపరిమితితో అత్యధిక మంది తీసుకునే వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీరేటు 9.45 శాతానికి చేరుకున్నది. అలాగే ఒక్కరోజు రుణాలపై వడ్డీరేటు 9.10 శాతం నుంచి 9.15 శాతానికి చేరుకోగా, నెల రుణాలపై వడ్డీని ఐదు బేసిస్ పాయిం ట్లు సవరించడంతో రుణ రేటు 9.20 శాతానికి చేరుకున్నది.

# ఆ పోస్టాఫీస్ స్కీమ్‌తో అదిరే రాబడి మహిళలకు మాత్రమే ప్రత్యేకం




మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ స్కీమ్ భారతదేశంలో అన్ని పోస్ట్ ఆఫీసుల్లో అందబాటులో ఉంది. ఈ మహిళల కోసమే రూపొందించిన ప్రత్యేక పథకం. మహిళలు కొద్దిమాత్రం పెట్టుబడి రెండేళ్ల పాటు పెట్టాల్సి ఉంటుంది. ఈ ప్రభుత్వ పథకంలో పెట్టుబడిపై 7.5 శాతం వరకు వడ్డీ అందిస్తారు. మహిళా సమ్మాన్ సేవింగ్స్ స్కీమ్ చిన్న పొదుపు పథకమని నిపుణులు చెబుతున్నారు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టే మహిళలు కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే పెట్టుబడి పెట్టాలి. ఇందులో పెట్టుబడి గరిష్ట పరిమితి రూ. 2 లక్షలుగా ఉంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ పథకాన్ని 2023 సంవత్సరంలో ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో ఈ పథకం ప్రజల ఆదరణ పొందిందని నిపుణులు వివరిస్తున్నారు. మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ స్కీమ్‌లో వచ్చిన వడ్డీని లెక్కిస్తే ఈ పథకంలో రెండేళ్ల పాటు రెండు లక్షల పెట్టుబడిపై 7.5 శాతం వడ్డీ ఇస్తారు. ఒక పెట్టుబడిదారు మొదటి సంవత్సరంలో రూ. 15,000, స్థిర వడ్డీ రేటుతో వచ్చే ఏడాది మొత్తంపై వచ్చే వడ్డీతో కలుపుకుంటే రూ. 16,125 అవుతుంది. అంటే రెండేళ్ల వ్యవధిలో కేవలం రూ.2 లక్షల పెట్టుబడిపై మొత్తం రాబడి రూ.31,125గా ఉంటుంది.

**బోలెడన్ని పన్ను ప్రయోజనాలు**

ప్రభుత్వం అమలు చేస్తున్న ఇటువంటి పోస్టాఫీసు పథకాలు మహిళలను స్వావలంబన చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ స్కీమ్‌లో పెట్టుబడిపై 7.5 శాతం బలమైన వడ్డీ ఇవ్వడమే కాకుండా ఆదాయపు పన్ను సెక్షన్ 80 సీ కింద పన్ను మినహాయింపు ప్రయోజనం కూడా ఇందులో పెట్టుబడిగా ఉంది. ఈ పథకంలో మరో ప్రత్యేకత ఏమిటంటే 10 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్న బాలికలకు కూడా ఖాతా తెరవవచ్చు.

# ఆ ఘనత సాధించిన తొలి మారుతీ సుజుకీ కారు ఇదే





కార్లకు ఇచ్చే సేఫ్టీ రేటింగ్ ప్రకారం వాటి డిమాండ్ ఆధారపడి ఉంటుందని తెలిసిందే. అందుకే కారు కొనుగోలు చేసే సేఫ్టీ రేటింగ్‌ను కూడా పరిగణలోకి తీసుకుంటారు. అయితే ఈ విషయంలో మారుతీ సుజుకీ ఎప్పటినుంచే పలు విమర్శకుల ఎదుర్కొంటోంది. ఇతర కార్లతో పోల్చితే మారుతి సుజుకీ సేఫ్టీ విషయంలో వెనకబడి ఉంటుందనే వాదన వినిపిస్తూనే ఉంటుంది. అయితే ఈ విషయంలో తాము తక్కువేం కాదని నిరూపించింది మారుతి. తాజాగా మార్కెట్లోకి తీసుకొస్తున్న మారుతీ సుజుకీకి చెందిన ఫోర్త్ జనరేషన్ డిజైర్ అరుదైన ఘనత సాధించింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టులో ఈ కాంపాక్ట్ సెడాన్ 5 స్టార్ రేటింగ్ సాధించింది. పెద్దల భద్రత విషయంలో 5 స్టార్ రేటింగ్, చిన్నారుల భద్రతకు సంబందించి 4 స్టార్ పొందిందీ కారు. గ్లోబల్ ఎన్‌క్యాప్ నుంచి 5 స్టార్ రేటింగ్ పొందిన తొలి మారుతీ సుజుకీ కారు ఇదే కావడం గమనార్హం. మారుతీ ఈ వాహనాన్ని స్వచ్ఛంధంగా క్రాష్ టెస్ట్‌కు పంపింది. ఇందులో భాగంగానే పెద్దల భద్రతకు సంబంధించి 34 పాయింట్లకు గాను 31.24 పాయింట్లను దక్కించుకుంది. అలాగే చిన్నారుల భద్రత విషయానికొస్తే 42 పాయింట్లకు గాను 39 పాయింట్లు సాధించింది. ఈ కొత్త కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, అన్ని సీట్లకు 3 పాయింట్ సీట్ బెల్ట్ విత్ రిమైండర్‌ను అందించారు. ఇక కొత్త మారుతి డిజైర్ విషయానికొస్తే ఈ కారు.. ఇంటీరియర్‌లో అనేక మార్పులు చేశారు. ప్రస్తుతం ఈ కార్లకు సంబంధించి బుకింగ్‌లు కొనసాగుతున్నాయి. ఇంకా కారు ధరలను కంపెనీ నిర్ణయించలేదు. నవంబర్ 11వ తేదీన ఈ ధరలను వెల్లడించనున్నారు. ధర ప్రకటించే ముందు ఈ టెస్ట్ వివరాలు వచ్చాయి.

# ఎఫ్‌డీలపై ఆ బ్యాంకుల్లో అదిరే వడ్డీ పెట్టుబడి తక్కువ లాభం ఎక్కువ






భారతదేశంలోని ప్రజలకు మొదటి నుంచి పొదుపుపై ఆసక్తి ఎక్కువ. ముఖ్యంగా సంప్రదాయ పెట్టుబడి పథకంగా ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం ప్రజల ఆదరణ పొందింది. సీనియర్ సిటిజన్లను బ్యాంకులు ఆకర్షించడానికి ప్రత్యేక వడ్డీ రేట్లను అందిస్తాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో ప్రముఖ బ్యాంకుల అయిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు ఎఫ్‌డీలపై ఆకర్షణీయ వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. కాబట్టి ఈ బ్యాంకుల్లో రూ. 5లక్షలు, రూ. 10 లక్షలు డిపాజిట్ చేస్తే ఎంత మేర రాబడి వస్తుందో? ఓసారి తెలుసుకుందాం. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు ఐదేళ్ల ఎఫ్‌డీపై 7.50 శాతం వడ్డీ అందిస్తుంటే యాక్సిస్ బ్యాంకు మాత్రం 7.75 శాతం వడ్డీ ఇస్తుంది.

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు ఐదేళ్ల ఎఫ్‌డీపై 7.50 శాతం వడ్డీ అందిస్తుంటే యాక్సిస్ బ్యాంకు మాత్రం 7.75 శాతం వడ్డీ ఇస్తుంది.

1 / 5

రూ.ఐదు లక్షలు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో డిపాజిట్ చేస్తే రూ. 2,24,974.01 రాబడి వస్తుంది.



రూ.ఐదు లక్షలు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో డిపాజిట్ చేస్తే రూ. 2,24,974.01 రాబడి వస్తుంది.

2 / 5

యాక్సిస్ బ్యాంకులో ఐదేళ్ల పాటు రూ.5 లక్షలు డిపాజిట్ చేస్తే రూ. 2,33,921.44 రాబడి వస్తుంది.

యాక్సిస్ బ్యాంకులో ఐదేళ్ల పాటు రూ.5 లక్షలు డిపాజిట్ చేస్తే రూ. 2,33,921.44 రాబడి వస్తుంది.

3 / 5



రూ.10 లక్షలు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో డిపాజిట్ చేస్తే రూ.4,49,948.03 రాబడి వస్తుంది.

రూ.10 లక్షలు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో డిపాజిట్ చేస్తే రూ.4,49,948.03 రాబడి వస్తుంది.

4 / 5

యాక్సిస్ బ్యాంకులో ఐదేళ్ల పాటు రూ.10 లక్షలు డిపాజిట్ చేస్తే రూ. 4,67,842.87 రాబడి వస్తుంది.

యాక్సిస్ బ్యాంకులో ఐదేళ్ల పాటు రూ.10 లక్షలు డిపాజిట్ చేస్తే రూ. 4,67,842.87 రాబడి వస్తుంది.

## కరిజ్మా ఎక్స్ఎంఆర్ 250 నయా వెర్షన్ రిలీజ్ మతిపోగుడుతున్న సరికొత్త ఫీచర్లు



ఇటీవల ఓ ఈవెంట్‌లో హీరో కంపెనీ ఎక్స్ పల్స్ 2014, కరిజ్మా ఎక్స్ఎంఆర్ 250ను కూడా రిలీజ్ చేసింది. ఫుల్ ఫెయిర్డ్ స్పోర్ట్స్ బైక్ కరిజ్మా ఎక్స్ఎంఆర్ 250 సీసీ సింగిల్ సిలిండర్ లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో వస్తుంది. ముఖ్యంగా స్పోర్టీ లుక్ యువతన అమితంగా ఆకర్షిస్తుంది. అధునాతన ఫ్యూయల్ ట్యాంక్, సిట్-సీట్ సెటప్ బైక్‌కు నయా లుక్‌ను ఇస్తుంది. తెలుపు, ఎరుపు రంగుల కలయికతో వచ్చే ఈ బైక్ ఫ్యూయల్ ట్యాంక్ మాత్రం కౌల్ నలుపు టోన్‌తో ఆకర్షిస్తుంది. ఎగ్జాస్ట్ సిల్వర్ ట్రిమ్‌తో వచ్చే కరిజ్మా ఎక్స్ఎంఆర్ చుట్టూ ఎల్ఈడీ లైట్లు బైక్‌కు నయా లుక్‌ను ఇస్తాయి. కరిజ్మా ఎక్స్ఎంఆర్ 250 డీఓహెచ్‌సీ 250 సీసీ సింగిల్-సిలిండర్ లిక్విడ్-కూల్డ్ ఇంజిన్ ద్వారా 30 హెచ్‌పీ, 25 ఎన్ఎం గరిష్ట టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ముఖ్యంగా ఈ ఇంజిన్‌లో 250 సీసీ మిల్లో స్ట్రోక్ పొడవును 7 ఎంఎం పెంచారు. ఇది ఆరు-స్పీడ్ గేర్బాక్స్‌తో వస్తుంది. ముఖ్యంగా కరిజ్మా ఎక్స్ఎంఆర్ 250 కోసం స్టీల్-ట్రెల్లిస్ ఫ్రేమ్‌తో వస్తుంది. ఈ బైక్ ముందు భాగంలో యూఎస్‌డీ ఫోర్క్‌లను, వెనుకవైపు మోనోషాక్ సెటప్‌తో వస్తుంది. కరిజ్మా ఎక్స్ఎంఆర్ 250 2025 వెర్షన్‌లో ముందు, వెనుక 17 అంగుళాల చక్రాలు, డిస్క్ బ్రేక్లు ఉన్నాయి. అలాగే ఈ బైక్ డ్యూయల్-ఛానల్ ఏబీఎస్‌తో వస్తుంది. హీరో ఈ 30 హెచ్‌పీ స్పోర్ట్స్ బైక్‌కు అడ్జస్టబుల్ క్లిప్-ఆన్ హ్యాండిలార్బర్లను కూడా ఇస్తుంది. అయితే ఈ ఈవెంట్‌లో భారతదేశంలో కొత్త కరిజ్మా ఎక్స్ టెన్ఆర్‌ను ఎప్పుడు లాంచ్ చేస్తుందో? హీరో ధృవీకరించలేదు. ముఖ్యంగా సుజుకీ జిక్స్ ఎస్ఎఫ్-250కు పోటీనిచ్చేలా హీరో కరిజ్మా ఎక్స్ఎంఆర్ 250 ధరను రూ. 2 లక్షలకే అందుబాటులో ఉంచింది.

## ట్రంప్ ఎఫెక్ట్ మహిళలకు గుడ్‌న్యూస్ భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గెలుపొందిన తర్వాత బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, గురువారం దేశ రాజధానిలో బంగారం మరియు వెండి ధరలు క్షీణించాయి. మూడు రోజుల్లో రూ.3750 పతనమై రూ.79,500 మార్కుకు చేరుకుంది. గురువారం దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారట్ల బంగారం తులం ధరపై భారీగా తగ్గుముఖం పట్టింది. ఏకంగా రూ.17,90 పతనమై రూ.78,710 వద్దకు చేరుకుని ప్రస్తుతం రూ.80వేల దిగువకు పడిపోయింది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,150 వద్ద కొనసాగుతోంది. అలాగే బుధవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.81,150 వద్ద కొనసాగింది. మరోవైపు కిలో వెండి ధర రూ.3000 తగ్గుముఖం పట్టి ప్రస్తుతం రూ.93,800 వద్ద కొనసాగుతోంది. బుధవారం కిలో వెండి ధర రూ.96,000 వద్ద స్థిర పడింది. గ్లోబల్ ట్రెండ్ తగ్గుముఖం పట్టడంతో సెంటిమెంట్ బలహీనపడిందని, స్థానిక ఆభరణాల వ్యాపారుల్లో డిమాండ్ పడిపోవడంతో బంగారం ధరపై ఒత్తిడి పెరిగిందని వ్యాపారులు తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన డొనాల్డ్ ట్రంప్‌ను వ్యాపార వర్గాలు ఎక్కువగా ఇష్టపడుతున్నాయి. అందువల్ల పెట్టుబడిదారులు బంగారం లోహానికి బదులుగా బిట్‌కాయిన్, ఈక్విటీలలో పెట్టుబడి పెట్టడానికి ఎంచుకుంటున్నారు. దీంతో బంగారం ధర తగ్గిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ తెలిపారు. యుఎస్ బాండ్ లాభాలు, డాలర్ విలువ పెరుగుదల కూడా ఎల్లో మెటల్ ధర తగ్గుదలను ప్రభావితం చేశాయని తెలిపారు.

# చిల్ మూడ్‌లో రష్మిక..

## విరుపులతో కుర్రాళ్లను ఆగం చేస్తున్న బ్యూటీ!



వరస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో మంచి ఫేమ్ సంపాదించుకుంటున్న చిన్నది రష్మిక. ఈ అమ్మడు గురించి ఎంత చెప్పినా తక్కువే. వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉండే ఈ ముద్దుగుమ్మ ఏ కాస్త సమయం దొరికినా చాలు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ, తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ సింపుల్ లుక్ లో ఒళ్లు విరస్తూ దిగిన ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ అమ్మడు అందాలు చూస్తే ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అందాల ముద్దుగుమ్మ రష్మిక మందన గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఛలో సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ చిన్నది, ఈ మూవీలో తన నటనతో మంచి ఫేమ్ సంపాదించుకుని, తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. ముఖ్యంగా ఛలో సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని, గీతా గోవిందం సినిమాతో మంచి యూత్‌లో క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడును అవకాశాలు వరించాయి. వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్‌గా మారిపోయింది. ఇక ఈ మధ్య రిలీజైన సికిందర్ ఫ్లాప్ అయినప్పటికీ ఈ అమ్మడు క్రేజ్ మాత్రం ఏ మాత్రం దగ్గలేదు. ప్రస్తుతం ఈ చిన్నది రష్మిక ది గర్ల్‌ఫ్రెండ్, రెయిన్బోది సినిమాల్లో నటిస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తన క్యూట్ క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ..కుర్రకారు మనసు దోచేస్తుంది. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ తాజాగా తన సోషల్ మీడియా అకౌంట్‌లో బ్లాక్ అండ వైట్ డ్రెస్‌లో ఉన్న పలు ఫొటోలు షేర్ చేసింది. అందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# మేఘం వర్షించదా..
# 'అర్జున్ చక్రవర్తి' నుంచి లవ్ సాంగ్ రిలీజ్

విజయ రామరాజు ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'అర్జున్ చక్రవర్తి' విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాను శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటీవలే రిలీజైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో 16 మిలియన్ల వ్యూస్ తెచ్చుకుంది. యూట్యూబ్ లో 1.5 మిలియన్ల వ్యూస్ దాటింది. తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'మేఘం వర్షించదా' రిలీజ్ చేశారు. విఘ్నేష్ బాస్కరన్ కంపోజ్ చేసిన ఈ పాటకు విక్రాంత్ రుద్ర రాసిన లిరిక్స్ మనసుని హత్తుకునేలా వుంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్ , సుజిత్ శ్రీధర్ పాడారు. ఇక ఈ సినిమాలో హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. అర్జున్ చక్రవర్తి ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# బ్లాక్ డ్రెస్సులో దివ్యభారతి అందాలు అదరహో..





# 2028కి కూడా పుష్ప3 రావడం కష్టమే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, లెక్కల మాస్టారు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం పుష్ప. తొలి పార్ట్ 2021లో రిలీజైంది. ఏ మాత్రం అంచనాలు లేకుండా రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులోని పాటలు, డైలాగులు, యాక్షన్ సీక్వెన్స్ లు పాన్ వరల్డ్ రేంజ్ లో ఫేమస్ కావడంతో పుష్ప2 చిత్రానికి క్రేజ్ పెరిగింది. ఇక ఈ మూవీ గత ఏడాది విడుదలై ఇండియన్ సినిమా బాక్సాఫీస్ రికార్డులు కొల్లగొట్టింది. ఏకంగా రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇక పుష్ప 2 సినిమా ఎండింగ్ లో పుష్ప 3 కూడా ఉంటుందని చిన్న హింట్ ఇచ్చారు మేకర్స్. 2028లో పుష్ప 3 సినిమాను విడుదల చేస్తామని రాబిన్ హుడ్ ప్రమోషన్లలో భాగంగా మైత్రి మూవీస్ నిర్మాత రవిశంకర్ చెప్పుకొచ్చారు. అయితే బన్నీ, సుకుమార్ బిజీ షెడ్యూల్ చూస్తే పుష్ప 3 చిత్రం 2028కి రావడం డౌటే అనిపిస్తుంది. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీతో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పూర్తి కావాలంటే ఎలా లేదన్నా రెండేళ్లు పైన పడుతుంది. అట్లీ సినిమా పూర్తయ్యాక బన్నీ.. త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేయనున్నాడు. ఈ చిత్రం చేస్తే పుష్ప 3 అనుకున్న టైమ్‌కి రావడం కష్టం. అట్లీ సినిమానే దాదాపు 2027 దాకా చేసేలా కనిపిస్తుంది. ఇక త్రివిక్రమ్ చిత్రం ఎంత లేదన్న ఏడాదిన్నర సమయం తీసుకుంటుంది. మరి పుష్ప 3 ఎప్పుడు సెట్స్ మీదకు వెళుతుంది, ఎప్పుడు పూర్తై థియేటర్స్‌లోకి వస్తుంది. చూస్తుంటే 2028 లో పుష్ప 3 సాధ్యం కాదు సరికదా అసలు అప్పటికి సెట్స్ మీదకు వెళ్లడం గొప్పే అంటున్నారు. అయితే పుష్ప2 భారీ విజయం సాధించిన నేపథ్యంలో పుష్ప 3 కోసం అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పుష్ప రాజ్ మేనియాని మరోసారి తెర మీద చూసేందుకు ఫ్యాన్స్ ఉవ్విళ్లూరుతున్నారు. కాని బన్నీ కమిటైన సినిమాలని బట్టి చూస్తుంటే 2028లో పుష్ప3 రావడం కష్టమే అని తెలుస్తుంది. ఇక సుకుమార్ పుష్ప2 తర్వాత ఏ ప్రాజెక్ట్ స్టార్ట్ చేయలేదు. రామ్ చరణ్‌తో తన తదుపరి మూవీ చేయనున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం చరణ్.. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది చేస్తున్నాడు. ఇది పూర్తయ్యాక సుకుమార్- రామ్ చరణ్ కాంబో ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332